తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : దర్శం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

1 మార్చి 2025

సంపుటి : 246

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## 6న తెలంగాణ కేబినేట్ భేటీ

- పలు కీలక అంశాలపై చర్చ

హైదరాబాద్,తరంగాలు

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మార్చి 6వ తేదీన నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక -మిగతా 2 లో

## పనిచేసిన వారికి

# పదవులు ఇస్తాం

### రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి రక్ష

- పనిచచేయని వారి పదవులు ఊడబెరుకుతాం
- కష్టపడ్డవారికి గుర్తింపు ఎప్పుడూ ఉంటుంది
- పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో సీఎం రేవంత్



హైదరాబాద్,తరంగాలు

పదవులు రాలేదని కాంగ్రెస్ నేతలు ఎవరూ నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా పదవులు వస్తాయన్నారు. రాహుల్ గాంధీని ప్రదాని చేయడమే లక్ష్యంగా అంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గాంధీ భవన్ లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో పాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. -మిగతా 2 లో





## 2న నగరంలో ఉపరాష్ట్రపతి

# పర్యటన

### భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సీఎస్ సమీక్ష

హైదరాబాద్, తరంగాలు

మార్చి 2వ తేదీన రాష్ట్రంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా తగిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో శుక్రవారం సచివాలయంలో సమిక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ తగిన ఏర్పాట్లు చేయాలని -మిగతా 2 లో




## మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్

- దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం
- ఫిక్కీ సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్,తరంగాలు

రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తామని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, పారిశ్రామికవేత్తలు, అధికారులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తాం. -మిగతా 2 లో



## వరంగల్ ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

- విమానాశ్రయ విస్తరణకు కేంద్రం ఆమోదం
- ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ,తరంగాలు

వరంగల్ నగర ప్రజలకు కేంద్రం శుభవార్త అందించింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎయిర్‌పోర్ట్ కలనినెరవేర్చింది. వరంగల్ జిల్లాలోని మామూనూర్‌లో విమానాశ్రయ అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. -మిగతా 2 లో

## సొరంగ ప్రమాదంలో 8 మంది

# సజీవ సమాధి

- అత్యాధునిక రాడార్‌తో గుర్తించిన అధికారులు
- బురదలో కూరుకు పోయిన వారి శవాలు
- బయటకు తీసుకుని వచ్చేందుకు శ్రమిస్తున్న సిబ్బంది

నాగర్‌కర్నూలు,తరంగాలు

శ్రీశైలం లిఫ్ట్ బకింగ్ కెనాల్ టన్నెల్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో ఎనిమిది మంది సజీవ సమాధి అయ్యారు. మృతుల్లో ఆరుగురు కార్మికులు, ఇద్దరు ఇంజనీర్లు ఉన్నారు. ప్రమాదం జరిగినప్పటి నుంచే అధికారులు, రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగి క్షతగాత్రుల ఆచూకీ కోసం గాలిస్తున్నారు. మట్టిలో వారు మూడు మీటర్ల లోతులో -మిగతా 2 లో







## రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన

-రాష్ట్రంలో ప్రజాపాలన పరాకాష్టకు చేరింది

-విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని దుస్థితిలో రేవంత్ ప్రజా ప్రభుత్వం

హైదరాబాద్,తరంగాలు

రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా మారిందని, ఏరంగం సంతోషంగా లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాపాలన పరాకాష్టకు చేరిందని అన్నారు. విషాదంలోనూ మంత్రులు వినోదం పొందుతున్నారని కేటీఆర్ నిప్పులు చెరిగారు. హెలికాప్టర్ యాత్రలు చేస్తూ.. చేపకూర విందులతో ఎంజాయ్ చేస్తున్నారంటూ కాంగ్రెస్ మంత్రులపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. హాస్టల్ విద్యార్థులకు మాత్రం అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. -మిగతా 2 లో




## సంక్షేమానికే పెద్దపీట

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి
- సబ్సిడీలు, మార్జిన్ మనీ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధం
- బ్యాంకర్ల ద్వారా స్వయంఉపాధి పథకాలకు రూ. ఆరు వేల కోట్లు
- ఈ నెల 2న వనపర్తిలో ప్రారంభించనున్న సీఎం
- బ్యాంకర్ల త్రైమాసిక సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్,తరంగాలు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బేగంపేటలో బ్యాంకర్లతో సమీక్ష నిర్వహించారు. ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేండ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ కార్పొరేషన్లన్నింటినీ నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. సబ్సిడీలు, మార్జిన్ మనీ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. స్వయం ఉపాధి పథకాలకు బ్యాంకర్లతో కలిసి సుమారు రూ. ఆరువేల కోట్ల విలువైన ఉపాధి పథకాలను వచ్చేనెల 2న సీఎం రేవంత్ రెడ్డి వనపర్తిలో ప్రారంభిస్తారనీ, -మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# పనిచేసిన వారికి పదవులు ఇస్తాం

(మొదటి తరువాయి)

నాలుగైదేళ్లు జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం. పార్టీలో నమ్మకంగా ఉన్నవారికి ఉన్నత పదవులు ఇచ్చాం. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నాం. మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫీడ్‌బ్యాక్ తీసుకొని పదవులు ఇస్తాం. ప్రస్తుతం రెండేళ్ల కాలానికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. మార్చి 10 లోపు జిల్లాల వారీగా ఇన్‌ఛార్జి మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసే వరకూ మనం విశ్రమించొద్దన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దు. రాహుల్ ప్రధాని అయితే, దేశం అభివృద్ధి అవుతుంది. కాంగ్రెస్‌కు తక్కువ.. ఎక్కువ.. అనే తారతమ్యాల్లేవు. అనుభవజ్ఞులైన ఇద్దరిని ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. రాష్ట్రంలో కులగణన అనేది అతిపెద్ద కార్యక్రమం. దేశంలోనే అత్యధిక పన్నులు కడుతున్న రాష్ట్రం తెలంగాణ. కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు ఇవ్వాల్సిన బాధ్యత పార్టీపైనే ఉంటుందని అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుంది అని తెలిపారు. పని చేసిన వారి జాబితాను కొత్త ఇంఛార్జ్ సిద్ధం చేస్తారు.. కొందరికి పదవులు రాలేదు.. మొదటి విడతలో కార్పొరేషన్ చైర్మన్లు రెండేళ్లు అవకాశం ఇచ్చాం.. పని తీరు సరిగ్గా లేని వారిని కొనసాగించామని పేర్కొన్నారు. ఇప్పుడు ఏం అనను.. రెన్యువల్ కోసం వస్తారు కదా అప్పుడు చెప్తానని తెలిపారు. పదవి వచ్చింది కదా అని కూర్చున్న వాళ్లకు కొనసాగింపు ఉండదని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు. ఇక, మార్చి 10వ తేదీ లోపు ఇంఛార్జ్ మంత్రులు జిల్లాకు వెళ్ళండి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దేవాదాయ కమిటీలు, మార్కెట్ కమిటి డైరెక్టర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి.. వాటికి సంబంధించిన జాబితా సిద్ధం చేయండి.. అందరికీ పదవులు ఇచ్చేద్దాం.. అలాగే, పదవులు వచ్చిన వాళ్ళు.. పదవి వచ్చింది నేను ఎందుకు పని చేయడం అనుకుంటున్నారు.. పదవి రాని వారు, పదవి రాలేదు కదా నేననేందుకు పని చేయడం అని అనుకుంటున్నారు.. మంచిని మైక్ లో చెప్పండి.. ఇక, పార్టీ నాయకులకు నా విజ్ఞప్తి.. ఏదైనా సమస్య అంటే చెవిలో చెప్పండి అన్నారు. గుజరాత్ మోడల్ సక్సెస్ మోడల్ కాదు.. ఆయన ప్రమోట్ చేసుకున్నారు.. టాక్స్ కలెక్షన్ లో తెలంగాణ నే టాప్.. ఆరో ప్లేస్ లో గుజరాత్ ఉంది.. విదేశీ పెట్టుబడులు తెచ్చింది తెలంగాణ.. వరి ధాన్యం పండించిన మొదటి రాష్ట్రం తెలంగాణ.. కాళేశ్వరం లేకుండానే కోటి 56 లక్షల టన్నులు పండించామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. అలాగే, రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసే వరకు కసి తగ్గొద్దు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మేము కష్ట పడుతున్నాం.. మీరంతా కష్ట పడాలన్నారు. అనుకూల వాతావరణం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడండి అని చెప్పుకొచ్చారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు అందరు అక్కడికి వెళ్లారు.. రెస్క్యూ ఆపరేషన్ ను మంత్రులు దగ్గరుండి మరి పరిశీలించారు అని చెప్పారు. ఇక, కాస్మటిక్ చార్జీలు కేసీఆర్ పెంచలేదు.. మనం పెంచాము అని రేవంత్ రెడ్డి తెలిపారు.

# వరంగల్ ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

(మొదటి తరువాయి)

ఈ మేరకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతి ఇవ్వడంపై సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండ సురేఖ, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శంషాబాద్ నుంచి 150 కిలోమీటర్ల దూరంలో మరో ఎయిర్‌పోర్టు ఉండరాదని జిఎంఆర్ సంస్థ గతంలో ఒప్పందం చేసుకుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం, రామ్మోహన నాయుడు జరిగిన చర్చల తర్వాత జిఎంఆర్ సంస్థ కూడా ఎలాంటి అభ్యంతరం లేదని తెలపింది. దీంతో విమానాశ్రయ పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఎయిర్‌పోర్ట్ పరిధిలో 696 ఎకరాల స్థలం ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమి కొంత రన్‌వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్‌స్ట్రుమెంట్ ఇన్‌స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ మేరకు భూసేకర జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.205 కోట్లను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మామూనూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్‌కి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. జీఎంఆర్ అంగీకారం తెలపడంతో విమానాశ్రయం పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీని రామ్మోహన్ నాయుడు ఆదేశించారు. మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి.మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్‌క్రాఫ్ట్‌లు నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుంది. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మామునూరు ఎయిర్‌పోర్టు కల సాకారమైందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం అవుతాయన్నారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతి తెలపడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్ర పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

# సంక్షేమానికే పెద్దపీట

(మొదటి తరువాయి)

స్వయం ఉపాధి పథకాల పంపిణీ, సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఓ పండుగలా నిర్వహిస్తుందని తెలిపారు. ఇవి రాష్ట్ర జీడీపీని పెంచుతాయన్నారు. రైజింగ్ తెలంగాణలో బ్యాంకర్ల పాత్ర కీలకమనీ, ప్రపంచాన్ని ఆకర్షించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ, ఐటీఐల అడ్వాన్స్‌మెంట్ ద్వారా నైపుణ్యం కలిగిన మానవ వనరులను, రెప్పపాటు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా, శాంతి భద్రతలతో మంచి వాతావరణాన్ని కల్పించి ప్రపంచాన్ని ఆకర్శిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలితంగా దావోస్‌లో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పడమే కాదు, చేసి చూపామని వివరించారు. ఈ ఒక్క రంగానికి రూ.52వేల కోట్లు కేటాయించామని తెలిపారు. రెండు నుంచి మూడు నెల్ల వ్యవధిలోనే రైతు రుణమాఫీ కింద సుమారు రూ.22 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. దేశ చరిత్రలో ఇది ఒక రికార్డని చెప్పారు. ప్రభుత్వ నిర్ణయంతో రైతులతో పాటు బ్యాంకర్లకు మేలు జరిగిందనీ, సింగిల్ ఖాతా ద్వారా రూ. 22 వేల కోట్లు బ్యాంకుల్లో జమ అయ్యాయనీ, సింగిల్ స్ట్రోక్‌తో పెద్ద మొత్తంలో బ్యాంకర్లకు రికవరీ జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకం కింద ఇప్పటికే రూ.11,500 కోట్లు, రైతు బీమా కింద రూ.1,500 కోట్లు, రైతులకు ఉచిత విద్యుత్తు పథకం కింద సబ్సిడీ మొత్తం రూ.11 వేల కోట్లు, సన్నధాన్యం బోనస్ గా రూ.1,800 కోట్లు, ఇవి కాకుండా కేంద్ర ప్రాయోజిత పథకాలు, వివిధ రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం బాగా వృద్ధి సాధిస్తుందని ఇందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. దేశ ఆలోచనను ముందుకు తీసుకుపోయే కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేపట్టామన్నారు. వెయ్యి మెగావాట్ల ఉత్పత్తి లక్ష్యంగా సోలార్ కంపెనీలతో ఎంఓయూ కుదుర్చుకున్నట్టు వివరించారు. మహిళలను ప్రోత్సహించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని కోరారు. హైదరాబాద్ నగరానికి మూసీ నది మణిహారంగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని వివరించారు. మూసీ నదిని పునర్జీవింపజేసి ఆదాయంతో పాటు, పరిసరాల్లో నివసించే వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దాని అభివృద్ధి క్రమంలో నిర్వాసితులయ్యే వారికి బ్యాంకర్లు ఆర్థికంగా చేయూతనందిం చాలన్నారు. మూసీ నిర్వాసిత మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. ఏడాదికి రూ. 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించినట్టు తెలిపారు. కోటి మంది జనాభా ఉండే హైదరాబాద్ నగరంలో మహిళలకు ఆర్థిక చేయూత అందిస్తామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో ఇండిస్ట్రియల్, ఫార్మా, హౌసింగ్ క్లస్టర్లు పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు పూర్తయితే రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులు వెల్లువెత్తుతాయన్నారు. ప్రపంచాన్ని ఆకర్షించే ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిందని చెప్పారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించే (ఎంఎస్‌ఎమ్‌ఈ) సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు బ్యాంకర్లు ఆర్థిక చేయుతనందించాలని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి కొన్ని ప్రాంతాలకు పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలు, వర్గాలు అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలనీ, బడ్జెట్‌కు ముందు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. పదేండ్ల తర్వాత సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని చెప్పారు. అందుకనుగుణంగా బ్యాంకర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని భట్టి తెలిపారు.

# రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన

(మొదటి తరువాయి)

విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని దుస్థితిలో రేవంత్ ప్రజా ప్రభుత్వం ఉందన్నారు. "అన్నం వండలేదు గుడిలో తినండి" అని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల ఎస్టీ బాలుర హాస్టల్ సిబ్బంది విద్యార్థులకు ఆదేశాలు ఇవ్వడం దారుణమన్నారు. కొండనాగులలోని ఎస్టీ బాలుర హాస్టల్‌లో శివరాత్రి పండుగ రోజు 380 మందికి గాను 200 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే మధ్యాహ్న భోజనం గుడిబండ శివాలయంలో చేసే అన్నదానానికి వెళ్ళి తినాలని, రాత్రి భోజనం కోసం వీరం రామాజిపల్లిలోని గంగమ్మ దేవాలయంలో



అన్నదానానికి వెళ్లి తినమని విద్యార్థులకు చెప్పి హాస్టల్ సిబ్బంది వంట చేయడం మానేశారని కేటీఆర్ తెలిపారు. భోజనం కోసం అంత దూరం నడిచి వెళ్ళే ఓపిక లేక విద్యార్థులు పస్తులు ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. పండగ పూట విద్యార్థులకు కనీసం భోజనం పెట్టకుండా, అన్ని కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్ళి తినమని చెప్పడం ఏంటి అని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పండగపూట విద్యార్థులను పస్తులుంచడమే ప్రజాపాలనా అని కేటీఆర్ ప్రశ్నించారు.

# 6న తెలంగాణ కేబినేట్ భేటీ

(మొదటి తరువాయి)

అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. రాష్ట్రంలో రెండో దఫా కులగణన నిర్వహించిన నేపథ్యంలో వాటికి సంబంధించిన గణాంకాలపై కేబినెట్ చర్చించనుంది. అలాగే బిసిలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు మార్చిలో ప్రత్యేకంగా అసెంబ్లీని సమావేశపరుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఈ అంశాలపై కూడా మంత్రి మండలి చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. అలాగే రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ కారణంగా పలు జిల్లాల్లో ఈ విషయంలో తర్జనభర్జన జరుగుతోంది. మార్చి 3వ తేదీతో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియనుంది. దీంతో కొత్త రేషన్ కార్డుల పంపిణీపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉందని సమాచారం. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు అంశాలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనున్నట్లుగా తెలిసింది.

# 2న నగరంలో ఉపరాష్ట్రపతి పర్యటన

(మొదటి తరువాయి)

అధికారులకు ఆమె సూచించారు. కాగా ఉపరాష్ట్రపతి హైదరాబాద్ లోని ఐఐటిని సందర్శించి అక్కడి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులతో ముచ్చటిస్తారని సిఎస్ తెలియజేశారు. అనంతరం నగరంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో కూడా పాల్గొని అదే రోజు తిరిగి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సి.ఎస్ సూచించారు. ఆర్ అండ్ బి శాఖ, పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వైద్యారోగ్య శాఖకు అర్హులైన వైద్యులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు. ఈ సమావేశంలో హోం స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, పొలిటికల్ సెక్రటరీ రఘునందన్ రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ ఎస్ హరీష్, హైదరాబాద్, సంగారెడ్డి కలెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.

# మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్

(మొదటి తరువాయి)

ప్రత్యేక బృందం ఇచ్చే నివేదిక ఆధారంగా దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటామని శ్రీధర్‌బాబు తెలిపారు. ఫిక్కిలో నిర్వహించిన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇండస్ట్రియల్ పార్కుల్లో ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు 10 శాతం ప్రత్యేకంగా కేటాయిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. చేవెళ్ల డిక్లరేషన్‌లో దళితులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుంది. దళితుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే. ఓవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూనే.. మరోవైపు సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాం. పారిశ్రామికవేత్తలకు రాయితీగా అందాల్సిన బకాయిలు రూ.4500 కోట్లకు పైనే ఉన్నాయి. వీటిలో రూ.2,200 కోట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకే రావాల్సి ఉంది. మేం అధికారంలోకి రాగానే ఈ బకాయిల చెల్లింపుపై దృష్టి సారించాం. వచ్చే నెలలో రూ.300 కోట్లు చెల్లిస్తాం. ఎక్కువ మంది కార్మికులకు ఉపాధి అందించే ఎంఎస్ఎంఈ ప్రత్యేక పాలసీ తీసుకొచ్చాం. స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులను అందిస్తాం. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. రుణాలు పొందటంలో ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. తమిళనాడు, కర్ణాటకలో పారిశ్రామిక విధానాలపై అధ్యయనం చేయడానికి కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

# సొరంగ ప్రమాదంలో 8 మంది సజీవసమాధి

(మొదటి తరువాయి)



కూరుకుపోయినట్లు అధునాతన పరికరాలు సూచించాయి. వీరు బతికి ఉంటారన్న ఆశతో చేపట్టిన పనులకు అవరోధాలు కలిగినా ముందుకు సాగారు. గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ మెషీన్ ద్వారా మట్టిలో కూరుకుపోయిన 5 మృతదేహాలు గుర్తించారు. ఈ 5 మృతదేహాలను వెలికి తీయడానికి మరింత సమయం పడుతుందని, కొన్ని మీటర్ల లోతు మట్టిలో మృతదేహాలు కూరుకు పోయినట్లు తెలుస్తోంది. మిగతా ముగ్గురి మృతదేహాల కోసం గాలిస్తున్నారు . ప్రమాద స్థలంలో రక్షణ చర్యలను వేగవంతం చేసేందుకు నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ రంగంలోకి దిగింది. భూమిలో కూరుకుపోయిన వారి స్థితిని తెలుసుకునేందుకు ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తోంది. జీరో గ్రావిటీ పెనట్రేటింగ్ రాడార్ టెక్నాలజీని ఉపయోగించి, భూమిలోకి తొలగిపోయిన వారిని గుర్తించేందుకు ప్రత్యేక బృందం శ్రమిస్తోంది. మిషన్ ఆధారంగా ఎన్జీఆర్ఐ బృందం టన్నెల్‌ను పూర్తిగా స్కాన్ చేసింది. దీని సాయంతో టన్నెల్‌లో ఐదు అనుమానాస్పద ప్రదేశాలను గుర్తించింది. ఈ ప్రాంతాల్లో శరీర నిఘా కోసం మార్కింగ్ నిర్వహించారు. రక్షణ బృందాలు ఆచూకీని కనుగొని, బాధితుల మృతదేహాలను వెలికితీసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

# ప్రపంచాన్ని శాసిస్తున్నది..నడిపిస్తున్నది సైన్స్

**-ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ**



**చెన్నారావుపేట,ఫిబ్రవరి 28, (తరంగాలు):** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ మనదేశంలో పుట్టి, మనదేశంలోనే చదువుకొని, మనదేశంలోనే పరిశోధన చేసి, తన అత్యంత విశిష్ట కృషికి గుర్తింపుగా ఫిజిక్స్‌లో మొట్టమొదటిసారిగా నోబెల్ బహుమతిని పొంది చరిత్ర సృష్టించిన మహనీయుడు సర్ సివి రామన్ అని పేర్కొన్నారు. నోబెల్ బహుమతి పొందిన మొట్టమొదటి శ్వేతేతర శాస్త్రజ్ఞుడు రామన్ కావడం గర్వకారణమని, భారతదేశానికి సంబంధించి ముఖ్యమైన సమస్యల పరిష్కారంలో, మిగతా దేశాలతో మన దేశాన్ని సమవుజ్జీగా నిలపడంలో, ప్రపంచస్థాయిలో అగ్ర నాయకత్వ స్థితికి చేర్చడంలో శాస్త్ర సాంకేతిక రంగాల పాత్ర, శాస్త్రజ్ఞుల పాత్ర వెల కట్టలేనిదని తెలిపారు. భూమి తనచుట్టూ తాను తిరుగుతుందని తొలిసారిగా కనుగొన్న దేశం, దశాంశమానం, సున్నా విలువను కనుగొని గణితశాస్త్రాన్ని మలుపుతిప్పిన దేశం, మత్తు ఇవ్వకుండానే కంటికి ఆపరేషన్ చేసిన సుశ్రుతుడు పుట్టిన దేశం మనదని, పుర్రెని విప్పి కంతిని తొలగించి, శస్త్రచికిత్స చేసిన భూమి భారతదేశమని బయలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు రాగి శశిధర్ తెలిపారు. గురుత్వాకర్షణ శక్తికలదనిమొదటిసారిగా చెప్పిన భాస్కరా చార్యుడు పుట్టిన భూమి భారతదేశమని, పేరు లేని రోగాలకు క్షణాల్లో మూలికా వైద్యం చేసిన చరకుడు పుట్టిన నేల మనదని, సాక్షాత్తు అమృత కలశాన్ని చేతబట్టిన ధన్వంతరి పుట్టిన వేదభూమి కూడా మనదే అని, వైజ్ఞానికంగా ఉజ్వల చరిత్ర కలిగినటువంటి భారతదేశంలో సైన్స్ ను పునరుజ్జీవింప చేయాలని ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు పిన్నింటి బాలాజీ రావు వివరించారు. ప్రకృతి వనరులు పుష్కలంగా ఉన్న భారతదేశంలో కావలసిన వస్తు సామాగ్రిని, ఎలక్ట్రానిక్ ఉపకరణాలను మనమే తక్కువ ఖర్చుతో తయారు చేసుకునే శాస్త్ర విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం అత్యంత ఆవశ్యకమని, భారతదేశం అంటే 'చౌక కార్మికులు -అతిపెద్ద మార్కెట్' అన్న భావన బహుళజాతి సంస్థలలో ఇమిడి ఉందని మన దేశంలో తయారైన వస్తువులనే వాడాలని ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు చిదురాల మాధవి పేర్కొన్నారు. బయలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు గజవెల్లి సుందర్ మాట్లాడుతూ ఒకనాడు ప్రపంచానికి వెలుగులు పంచిన భారతదేశానికి మళ్ళీ పునర్వైభవం రావాలి అంటే కేవలం శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని, భారతీయ విజ్ఞానానికి పునర్ వైభవం సాధించే దిశగా విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలపైనదృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, ఉపన్యాసం ,నాటక పోటీలు, పాటల పోటీలు, క్విజ్ ,రంగోలి మున్నగు అంశాల పైన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.

# నూతన శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణ లో యువత గ్లోబల్ లీడర్ గా ఎదగాలి





**-జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కే శ్రీనివాస్**

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 28, (తరంగాలు):** నూతన శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణలో యువత విద్యార్థులు గ్లోబల్ లీడర్గా ఎదగాలని జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కే శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో అంతర్జాతీయ సైన్స్ డే పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ ను జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కే శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నూతన పరిజ్ఞానంతో కొత్త విషయాలను ఆవిష్కరించాలన్నారు. విద్యార్థులు సైన్స్ పట్ల మరింత ఆసక్తిని పెంచుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ఎగ్జిబిట్లను తిలకించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీ వాణి, ఎస్సై రాజేష్ రెడ్డి. ట్రస్మా డివిజన్ అధ్యక్షులు పాశికంటి రమేష్. జిల్లా ఉపాధ్యక్షులు జాంగిర్. మాజీ జెడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి. ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి. ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, ఉపాధ్యాయ ఉపాధ్యాయునీలు. విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా త్రాగునీరు సరఫరాకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**





**కేసముద్రం, ఫిబ్రవరి 28, (తరంగాలు)** జిల్లావ్యాప్తంగా త్రాగునీరు సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్ సంబంధిత యంత్రాంగం పకడ్బందీ ప్రణాళికతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు, శుక్రవారం కేసముద్రం మండలం, రంగాపురం గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీని జిల్లా కలెక్టర్ సందర్శించారు, వెంటనే మరమ్మతులు చేసి ప్రజలకు త్రాగునీరు అందించుటలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమస్య పరిష్కరించాలని ఆదేశించారు, వేసవికాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అందించే త్రాగునీరు సరఫరాకు ఆటంకం లేకుండా ఇప్పటికే సంబంధిత సిబ్బంది అందరికీ తగు ఆదేశాలు జారీ చేశామని, చిన్న చిన్న మరమ్మత్తులు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని, మున్సిపల్ పరిధి, గ్రామపంచాయతీ పరిధిలలో మిషన్ భగీరథ, ఇతర హ్యాబిటేషన్స్ ద్వారా సరఫరా అయ్యే త్రాగునీరును నిరంతరం పరిశీలిస్తూ ఉండాలనీ సూచించారు, ప్రతిరోజు గృహాలకు, హాస్టళ్లకు షెడ్యూలు ప్రకారము మంచి నీటిని సరఫరా చేయాలని అన్నారు, క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది మిషన్ భగీరథ ఇంజనీరింగ్ సిబ్బందితో ప్రతిరోజు సమన్వయం చేసుకుంటూ ఉండాలన్నారు, కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, మిషన్ భగీరథ ఈఈ లక్ష్మారెడ్డి సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 28 (తరంగాలు)** హైదరాబాద్ గాంధీ భవన్ లో టీ పీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, సిఎం రేవంత్ రెడ్డి ,టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులతో పాటు మహబూబాబాద్ ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ , కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, డిసిసి అధ్యక్షులు పాల్గొన్నారు.



# బాధితుడికి భూక్య గోపాల్ నాయక్ పరామర్శ



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 28, (తరంగాలు):** చెన్నారావుపేట మండలం కొనపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. కొనపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త కోరే ప్రభాకర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ ఆవుల రాములు, మాజీ ఉప సర్పంచ్ నర్సింహ రావులు, లింగ మూర్తి చారి, గుటుకుల సంపత్, జన్ను రాజశేఖర్, యకయ్య, సదానందం, కుండే రవి, తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ దొంగల ముఠా అరెస్ట్





**నల్లబెల్లి / ఫిబ్రవరి 28 తరంగాలు:** వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ లోని దుగ్గొండి, నల్లబెల్లి, నర్సంపేట మండలాల్లోని పలు గ్రామాల్లో సోలార్ లైట్లకు సంబంధించి బ్యాటరీలను దొంగలిస్తున్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నల్లబెల్లి ఎస్సై గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం నల్లబెల్లి క్రాస్ దగ్గర శుక్రవారం ఉదయం పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. మల్లంపల్లి వైపుగా వెళ్తున్న ఒక బజాజ్ ఆటో లో నలుగురు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు. అనుమానం వచ్చి ఆటోని పరిశీలించగా ఆటో వదిలి పారిపోయే ప్రయత్నం చేసినట్లు పోలీసులు తెలిపారు. వెంటనే స్పందించిన నల్లబెల్లి ఎస్ఐ గోవర్ధన్ తన సిబ్బంది సహాయం తో వారిని అదుపులోకి తీసుకున్నారు. ఆటోని పరిశీలించగా అందులో 10 బ్యాటరీలు వున్నాయి . ఆటో లో భూక్య నవీన్, అల్లాడి దుర్గ స్వామి పర్వతగిరి మండలానికి చెందిన వారిగా, గూడూరు అరవింద్, కర్నె అభిలాష్ లు సంగెం మండలం తీగరాజుపల్లి కి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరి నుండి 10 బ్యాటరీలు సహా ఒక ఆటో స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.

# టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్ హనుమంతరావు




**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 28(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని జిల్లా పరిషత్ స్కూల్స్ సందర్శనలో భాగంగా శుక్రవారం రోజు భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆలేరు కి విచ్చేయగా జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్-2025 పరీక్ష ఫలితాలను విడుదల చేయడం జరిగింది. ఈ టాలెంట్ టెస్ట్ లో వివిధ స్కూల్స్ నుండి పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులలో తమ ప్రతిభను కనపర్చి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన విద్యార్థులను అభిమానించడం జరిగింది. ప్రథమ బహుమతి: అలుగల ఆర్యన్ బీ ద్వితీయ బహుమతి: పిన్నింటి రాంచరణ్ రెడ్డి బీ తృతీయ బహుమతి: చిట్టోజు సాయి ప్రసన్న. విద్యార్థుల మేధస్సు, ప్రతిభను వెలికితీసే ప్రయత్నంలో భాగంగా అహర్నిశలు ప్రయత్నం చేస్తున్న టాలెంట్ టెస్ట్ నిర్వాహక బృందానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుంతావత్ కమలాకర్, ఎం భాస్కర్, ఏ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే బ్రిలియంట్ స్కూల్ వార్షికోత్సవం

-ప్రధాన వక్తగా భువనగిరి పట్టణానికి చెందిన ప్రభుత్వ న్యాయవాది యం ఏ రహీం




**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 28(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్ పదిహేనవ వార్షికోత్సవం పి ఎస్ గార్డెన్ లో నిర్వహిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రతికంఠం పావని కోటేశ్వరి తెలిపారు.ఈ పాఠశాలలో ఆత్మకూరు(ఎం) గ్రామ మరియు సమీప గ్రామాల చిన్నారులు విధ్యను అభ్యసిస్తున్నారని ఈ వార్షికోత్సవానికి విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులు అన్ని గ్రామాల పెద్దలు హాజరు అవుతారని ఆమె తెల్పారు. ప్రధాన వక్తగా ప్రముఖ న్యాయవాది యం ఏ రహిం హాజరవుతారు. పాఠశాల చైర్మన్ మాజీ జెడ్పిటిసి సభ్యులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు అధ్యక్షత వహిస్తారు. .పాఠశాల విద్యార్థులచే వివిధ రకాల నృత్య ప్రదర్శనలు వుంటాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి, రజిత, వైష్ణవి, విజయ, నాగలక్ష్మి, మెహరాజ్ ,లావణ్య ,భవాని, గౌతమి, వేణి, మౌనిక , నాగరాణిలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన




**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 28(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటరీ కానుగంటి శ్రీశైలం శుక్రవారం రోజు డ్రగ్స్ సైబర్ నేరాలపై మరియు తదితర అంశాలపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, కానిస్టేబుల్స్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల మృతిచెందిన గౌటి లక్ష్మీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్

గొంగిడి మహేందర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 28(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలో ఇటీవలే మరణించినటువంటి గౌటి సదానందం భార్య గౌటి లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఏ కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని చెప్పారు. వారితోపాటు బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, బి ఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, పార్టీ సీనియర్ నాయకులు పాండవుల భాస్కర్ తదితరులు ఉన్నారు.

## మృతిరాలు నార్కట్పల్లి మల్లమ్మ కుటుంబానికి 5000/-ఆర్థిక సహాయం

అందించిన కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీఫ్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 28(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో శుక్రవారం రోజు నిరుపేద కుటుంబానికి చెందిన నార్కట్పల్లి మల్లమ్మ మృతిచెందారు. వారి కుటుంబానికి కేహెచ్చ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప రెడ్డి సహకారంతో తాజా మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పల యాదవ్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్ ,జనరల్ సెక్రటరీ గడ్డం అశోక్, జిల్లా నాయకులు ఉప్పల నర్సింహా, కూరెళ్ల రమేష్, యువజన విభాగం మండలం కార్యదర్శి నిమ్మనగోటి గణేష్, విద్యార్థి విభాగం మండలం కార్యదర్శి కూరెళ్ళ మణి కుమార్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గడ్డం సురేష్, నాయకులు మరుపాక పరుశురాం, మోతే నందరెడ్డి, దొంతరబోయిన వెంకటయ్య, నార్కటపల్లి రవి, భాషబోయిన శంకరయ్య ,ఐలయ్య ,నిమ్మల రవి, ఉప్పల మహేష్, యాదయ్య, కొమ్ము యాదయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)లోని సరస్వతీ విద్యాలయంలో ఘనంగా సైన్స్ డే వేడుకలు






**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 28(తరంగాలు):** మొదటి భారతదేశ సైన్స్ నోబెల్ పురస్కార గ్రహీత సర్ సి వి రామన్ ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతాన్ని కనుగొన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని సరస్వతీ విద్యాలయం పాఠశాలలో 70-80 మంది చిన్నారులు విజ్ఞానాత్మక ప్రదర్శనలు ఇచ్చారు. ఇందులో భాగంగా చిన్నారుల అద్భుతమైన ప్రదర్శనలను తిలకించడానికి ప్రాథమిక పాఠశాల మరియు బ్రిలియంట్ స్కూల్ ఉపాధ్యాయులు మరియు చిన్నారులు చూసి చిన్నారుల యొక్క నైపుణ్యాన్ని కొనియాడారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తొర్ర విష్ణు మాట్లాడుతూ జీవితంలో అలాంటి గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు .అలాగే విజ్ఞాన శాస్త్రం యొక్క ప్రాముఖ్యత మరియు దాని ఉపయోగాలను ప్రజలకు తెలియజేయడమే జాతీయ సైన్స్ డే యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య, వైస్ ప్రిన్సిపల్ కొమిరిశెట్టి ఐలయ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఫ్రీ చికెన్ మేళా ఎగబడిన జనం






పది నిమిషాల్లోనే 250 కిలోల చికెన్ ఫ్రై, 25 వందల బాయిల్డ్ ఎగ్స్ ఖతం

మేళాలో పాల్గొన్న పట్టణ ప్రముఖులు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 28(తరంగాలు):** తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ భయం కొనసాగుతున్న విషయం తెలిసిందే. దీంతో చికెన్, గుడ్లు కొనేవారు కరువై మార్కెట్లు వెలవెల బోతున్నాయి. ఈ క్రమంలో జనాల్లో బర్డ్ ఫ్లూ భయాన్ని పోగొట్టేందుకు వెంకాబ్ వారి సహకారంతో బాబా చికెన్ సెంటర్ ఆధ్వర్యంలో చికెన్ వ్యాపారులు కలిసి భువనగిరి పట్టణంలో పాత బస్టాండ్ లో చికెన్ సెంటర్ల యజమానులు ఫ్రీ చికెన్ మేళా నిర్వహించారు. జనాలకు చికెన్ ఫ్రై,ఉడికించిన గుడ్లను ఉచితంగా పంచారు. దీంతో జనాలు ఒక్కసారిగా ఎగబడ్డారు. దాదాపు 250కిలోల చికెన్ ఫ్రై, 25వందల బాయిల్డ్ ఎగ్స్ కేవలం 10 నిముషాల్లోనే అయి పోయాయి.అనంతరం పట్టణ ప్రముఖులు చికెన్ సెంటర్ యజమానులు మాట్లాడుతూ చికెన్, గుడ్లు బాగా ఉడికించి తినడం వలన బర్డ్ ఫ్లూరాదని, జనాలు భయపడాల్సిన పనిలేదని అహగాహన కల్పించారు. వారి ప్రయత్నాన్ని అధికారులు సైతం అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , కాంగ్రెస్ జిల్లా యూత్ అధ్యక్షులు మంగ ప్రవీణ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కదువు సోమయ్య , తంగేళ్లపల్లి రవికుమార్ , మాజీ కౌన్సిలర్ లు సలావుద్దీన్, కిరణ్ , శంకర్,జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొలుపుల అమరేందర్, మైనారిటీ నాయకులు మొహమ్మద్ ఇలియాజ్, వెంకాబ్ చికెన్ మార్కెట్ మేనేజర్ జయపాల్ రెడ్డి, దేవేందర్,షేక్ జహంగీర్, అబ్దుల్ మన్నన్, గౌస్, మహ్మద్ షానూర్ బాబా, సాహెబ్, సమద్, సుజావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్లు,రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలి




సిపిఎం ఆలేరు మండల కార్యదర్శి దూపటి వెంకటేష్

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 28(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం రోజు సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకులు నల్లమాస తులసయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ , తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 15 నెలలు కావస్తున్నా, ఎన్నికల హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీలలో దాదాపు 418 రకాల హామీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామని చెప్పి ఎన్నికల్లో గెలిచి 15 నెలల కాలం అయ్యింది, వారి హామీలలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం పూర్తిగా అమలు చేస్తూ, మిగతా గ్యారంటీల్లో పూర్తిగా అమలు చేయలేని పరిస్థితి ఉన్నది. గ్రామాలలో పెన్షన్స్ మంజూరు గాక దాదాపు రెండు సంవత్సరాల కాలమైంది.అర్హత కలిగిన పేద ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారని అలాగే పెన్షన్స్ ను డబుల్ చేస్తామన్న హామీని ఇచ్చి ఇంతవరకు చేయలేదు.వెంటనే అర్హత కలిగిన పేద ప్రజలకు నూతన పెన్షన్లు మజురు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో ఇండ్లు లేనిపేద ప్రజలు గత 10 సంవత్సరాలుగా ఆశగా ఎదురు చూసిన ప్రజలకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వలేదు అని వెంటనే పేద ప్రజలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,రేషన్ కార్డులు లేని పేద ప్రజలు నూతనంగా రేషన్ కార్డులు మంజూరు కాక గత 10 సంవత్సరాలుగా ఎదురు చూస్తూ,అర్ధాకలితో అలమటిస్తున్నారని ప్రభుత్వం వెంటనే పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శ వర్గ సభ్యులు జూకంటి పౌలు, పిక్క గణేష్, సంగీరాజు, మిట్ట శంకరయ్య, సత్యరాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి





**-రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి.**
**-ప్రశ్నా పత్రాల తరలింపు పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించాలి.**
**-పరీక్ష కేంద్రాలకు ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదు.**
**-మార్చి 31 వరకు ఎల్.ఆర్.ఎస్ చేసుకుంటే రుసుములో 25% రాయితీ.**
**-సబ్ రిజిస్టర్ లు ఎల్ఆర్ఎస్ కింద నూతన దరఖాస్తులు స్వీకరించాలి.**
**-ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన...సిఎస్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 28 (తరంగాలు)**

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.

శుక్రవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ ) కె. వీరబ్రహ్మాచారి లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షల పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, మార్చ్ 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయిందని, ప్రశ్న పత్రాలు



జిల్లాకు చేరుకున్నాయని, రేపటి నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో నుంచి పోలీస్ స్టేషన్లకు చేరుతాయని అన్నారు. ప్రశ్నాపత్రాలు తరలింపు పోలీసు బందోబస్తు మధ్య ఉంటుందని అన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాలు జిల్లాలో జరిగాయని, అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వార్డులను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. పరీక్షలు నిర్వహించి సంబంధిత జవాబు పత్రాలు పోస్టల్ ద్వారా పంపే వరకు వరకు జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉండాలని, సండే పంపు లోపల జిరాక్స్ షాపులను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థులను పూర్తిగా చెక్ చేసి లోపలికి అనుమతించాలని ఎటువంటి కాపీయింగ్ కు పరీక్ష కేంద్రాల్లో అవకాశం ఉండవద్దని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరు సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకుని రావడానికి వీలు లేదని సిఎస్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన త్రాగు నీరు, విద్యుత్ సరఫరా ఉండాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టిసి బస్సులు నడపాలని అన్నారు.

ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ - 2020 క్రింద 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్దికరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుము లో 25% మినహాయింపు ఉంటుందని సమాచారం అందించామని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్దీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి మదర్, తొర్రూరు ఆర్డీవోలు జి గణేష్, డిపిఓ హరిప్రసాద్, డిఇఓ రవీందర్ రెడ్డి, మహబూబాబాద్, తొర్రూరు, డోర్నకల్, మరిపెడ , మున్సిపల్ కమిషనర్లు ఎం రవీందర్, పి. శాంతికుమార్, ఉదయ్, నరేష్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గుట్టలు కొల్లగొడుతున్నా పట్టించుకోని అధికారులు

**-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు.. నల్లు సుధాకర్ రెడ్డి.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 28 (తరంగాలు)**

అనుమతులు లేకుండా అక్రమంగా గుట్టలు కొల్లగొడుతున్న కాసుల మత్తులో పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకొని, వెంటనే క్రషర్ మిల్లు మూయిఅక్రమంగా గుట్టలు కొల్లగొడుతున్నా పట్టించుకోని అధికారులుచాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ ప్రతినిధి బృందం కురవి శివారులో అక్రమంగా క్రషర్ నిర్వహిస్తున్న ప్రాంతాన్ని సందర్శించి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 188 సర్వే నెంబర్ లో ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూమిని అక్రమంగా లీజుకు





తీసుకొని తమ పట్టా భూమిలో క్రషర్ మిల్లు పెట్టి ప్రభుత్వ గుట్టలను ఎలాంటి అనుమతులు లేకుండా కొల్లగొడుతూ, పంటలు వేసిన రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్న, ఏకలవ్య పాఠశాల విద్యార్థులు బాంబుల మూతలతో భయాందోళన గురవుతున్న, పేదలు వేసుకున్న గుడిసెలకు కూతవేటు దూరంలో ఉండడంతో గుడిసె వాసులు నివాసం ఉండలేకపోతున్నారని, ఇంత జరుగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణించి ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని క్రషర్ మిల్లును వెంటనే మూయించి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, కన్నె వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# మానవాళికి సైన్స్ ఒక వరం





**పర్వతగిరి(ఫిబ్రవరి 28)తరంగాలు:**

మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని విస్డం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. పాఠశాలలో విద్యార్థుల చేత ఏర్పాటు చేసిన రకరకాల నమూనాలతో సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు సైన్స్ క్విజ్ నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అనుమాండ్ల దేవేందర్ మాట్లాడుతూ సివి రామన్ గొప్పతనాన్ని, సైన్స్ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థి దశ నుండే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పరిసరాల పరిశీలన ద్వారానే శాస్త్రీయ వైఖరిని పెంపొందించుకోవాలని అన్నారు. మానవుల అభివృద్ధిలో విజ్ఞాన శాస్త్రం అతి ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, సైన్స్ లేకుంటే మనము ఇంత అభివృద్ధిని సాధించలేమని, విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకొని భావితరాలకు ఉపయోగపడే విధంగా, తల్లిదండ్రులు గర్వపడేలా ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సుధాకర్, శ్రీనివాస్, సైన్స్ టీచర్లు ఇంద్రజ, భవాని, వీణ, స్రవంతి, గౌతమి సుమలత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కుర్రారం గ్రామంలోని శివాలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఏఎంసి చైర్ పర్సన్

**ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి**



యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం కుర్రారం గ్రామం శుక్రవారం రోజున గ్రామస్థుల ఆహ్వానం మేరకు గ్రామంలోని ఎంతో మహిమగల పురాతనమైన శివాలయంలోని మహా శివునిని (శివ లింగాలను) కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి. మహా శివరాత్రి పండుగ సందర్భంగా బుధవారం గ్రామస్తులు శివ కళ్యాణం జరిపించారు. పిదప గురువారం రోజు ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎస్సీ వాడలో జరుగు పండుగలకు బిజెపి మండల మాజీ అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డికి ఆహ్వాన పత్రికను అందచేత



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 28(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామం ఎస్సీ వాడలో జరుగు పండుగలకు జిల్లా నాయకులు ఆత్మకూరు(ఎం) మండల పార్టీ బిజెపి మాజీ అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డిని ఎస్సీ కమిటీ మెంబర్స్ అందరూ కలిసి తాజా మాజీ సర్పంచ్ దయ్యాల రాజుతో కలిసి ఆహ్వాన పత్రికను అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి తాజా మాజీ సర్పంచ్ తుక్కాపూర్ దయ్యాల రాజు, తాజా మాజీ వార్డ్ నెంబర్ మల్లెల ప్రవీణ్ మరియు ఎస్సీ కుల పెద్ద సంఘపాక శ్రీను బాల్నర్సయ్య కిష్టయ్య, ధర్మయ్య, బద్దుల రామచంద్రు, అంజయ్య, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 28(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం రోజున సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు. ఈ సందర్శనలో భాగంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టరు ఎం.హనుమంతరావు.

## బీసీ కమిషన్ సభ్యులు సురేందర్ ను కలిసిన

**బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్**



**మిర్యాలగూడ ఆర్సీ, 28ఫిబ్రవరి,తరంగాలు:**

మిర్యాలగూడ పట్టణానికి విచ్చేసిన బీసీ కమిషన్ సభ్యులు సురేందర్ ను బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కులగణన,సమగ్ర సర్వే గురించి చర్చించినట్లు తెలిపారు.

# బాల్య వివాహాలు అరికట్టడమే ధ్యేయం

**సూపర్వైజర్,డి,అనితా కమ్యూనిటీ మొబిలైజర్ చిత్తారి సోమన్న**



**మహుబుబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 28 (తరంగాలు)**
శుక్రవారం రోజున బాల్యవివాహాలు లేని భారతదేశాన్ని బాల కార్మికులు లేని భారతదేశాన్ని నిర్మిద్దాం మని నేరడ అంగన్వాడి సేక్టార్ మీటింగ్ చింతపల్లి గ్రామంలో కురవి మండల కమ్యూనిటీ మొబిలైజర్ చిత్తారి సోమన్న అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా సూపర్వైజర్,డి,అనితా పాల్గొని మాట్లాడుతు జస్ట్ ఫర్ రైట్స్ చిల్డ్రన్ షేర్ ఎన్జీవో సంయుక్తంగా బాలల హక్కుల బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన చేయడం మంచి కార్యక్రమని అది మన అందరి బాధ్యత అని బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాల గురించి బాల కార్మికులు లేని భారతదేశాన్ని నిర్మిద్దామని మానవ అక్రమ రవాణా బాలికలపై లైంగిక వేదింపులు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు బాలికలకు ఇబ్బందులు ఎదురైతే టోల్ ఫ్రీ నెంబర్ల 1098 ,100,కాల్ చేయాలని, మాట్లాడుతు పోస్టర్ ఆవిష్కరణ కూడా చేయడంతో అందరితో ప్రతిజ్ఞ చేపించడం జరిగింది ఈ కార్యక్రమంలో షేర్ ఎన్జీవో కౌన్సిలర్, శ్రీలత అంగన్వాడీ టీచర్స్.శ్రీదేవి,హేమలత, రాజేశ్వరి, జ్యోతి, నాగేంద్ర రేవతి, విజయలక్ష్మీ, సుగుణ. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రెసిడెన్షియల్ హైస్కూలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 28 (తరంగాలు)**
గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ హై స్కూల్, మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ హై స్కూల్ లలో ఆకస్మిక పర్యటన చేశారు,ఈ సందర్భంగా వసతి గృహాలలోని పరిసరాలను పరిశీలించారు, పిల్లలతో మాట్లాడుతూ సబ్జెక్టుల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు,పిల్లల అడిగిన సందేహాలకు సబ్జెక్టులకు సంబంధించి స్వయంగా బోధించారు, వారి రూపొందించిన పరికరాలను ఆసక్తిగా తిలకించారు, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిల్లలకు సూచించారు,

## ప్రతి ఒక్కరు మీ భాధ్యతగా ఒక మొక్క నాటండి

**పర్యావరణ జాతీయ అవార్డు గ్రహీత...దైద హర్షిత్.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 28 (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో ఇందిరా నగర్ కు చెందిన దైద హర్షిత్ పర్యావరణ పరిరక్షణ కోసం తన వంతుగా మొక్కలు నాటుతున్నాడు. ఈ రోజు సైన్స్ డే సందర్భంగా హెూలి వార్డ్స్ స్కూల్ డైరెక్టర్ అనుదీప్ కు.మొక్కలు బహూకరించి శుభాకాంక్షలు తెలిపిన దైద హర్షిత్. ఈ సందర్భంగా హర్షిత్ మాట్లాడుతూ..... నేను నా చిన్న తనం నుంచే మా నాన్న న్ని ఆదర్శంగా తీసుకొని పర్యావరణ పరిరక్షణ. కోసం కృషి చేస్తున్నానని అన్నారు.మీరు కూడా మీ వంతుగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి అభివృద్ధికి ప్రభుత్వ కృషి












**-గొప్ప కవి సింగరేణి బిడ్డ జయరాజు**
**-ఆయన కంపెనీకి అందించిన సేవలు మరువలేనివి**
**-శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్**
**-ఘనంగా జయరాజు ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 28(తరంగాలు):**
తెలంగాణలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని అలాంటి సంస్థను నెంబర్ వన్ గా నిలపడంతో పాటు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ సింగరేణి భవన్ లో ఉద్యోగం చేస్తున్న ప్రకృతి ప్రేమికుడు ప్రజాకవి సినీగేయ రచయిత కాళోజి అవార్డు గ్రహీత తెలంగాణ ఉద్యమకారుడు కొత్తగూడెం కార్మిక ఉద్యమనేత డాక్టర్ జి.జయరాజు ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా సింగరేణి భవన్లో ఆత్మీయ సన్మాన సభను ఏర్పాటు చేసి ఘనంగా జయరాజుతో పాటు ఆయన సతీమణిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు.జయరాజు సింగరేణిలో పనిచేసే ఉద్యోగ విరమణ పొందినప్పటికీ ఆయన సేవలు చిరస్థాయిగా గుర్తిండి పోతాయని పేర్కొన్నారు ఉద్యోగానికి విరమణ ఉంటుంది తప్ప సేవకు ఉండదని తెలిపారు. సేవా కార్యక్రమాలతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. అదేవిధంగా కొత్తగూడెం ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనంనేని సాంబశివరావు మాట్లాడుతూ జయరాజ్ అనే వ్యక్తి మంచి కవి అని పేర్కొన్నారు. ఆయన పాటలతో ఉత్తేజం రేపుతుందని అన్నారు. సింగరేణిలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేసిన జయరాజు ఉద్యోగ విరమణ పొందినప్పటికీ ఆయన శేష జీవితం సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆత్మీయ సన్మాన సభలో మాభూమి సినిమా దర్శకుడు నరసింగరావు, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కదిరి కృష్ణ, తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆర్థిక, సహకార సంస్థ చైర్మన్ బెల్లయ్య నాయక్, సిద్దార్థ విద్యా సంస్థల అధినేత నాగయ్య, తెలంగాణ సాంస్కృతిక వేదిక రథం సారథి గద్దర్ కూతురు వెన్నెల, గద్దర్ కుమారుడు సూర్యం, సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి, భద్రాద్రి సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఎం జాతీయ నాయకులు జి.రాములు, సీనియర్ పాత్రికేయుడు, కవి, రచయిత ఎం.మల్లయ్య, సిఐటియు నాయకుడు బిక్షమయ్య, ప్రముఖ కార్మిక నాయకుడు దయానంద్, కవి హనీఫ్, కొత్తగూడెం జయరాజు ప్రకృతి ఆశ్రమం కో-ఆర్డినేటర్ జి.సుగుణారావు, టి.వెంకన్న, అర్జునరావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రెడీమెడ్ దుస్తులతో ఉపాధి కోల్పోతున్నాం

**-టైలర్స్ అసోసియేషన్ ఆవేదన**



**కేసముద్రం, ఫిబ్రవరి 28, (తరంగాలు)**
టైలరింగ్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న తమకు రెడీమేడ్ దుస్తుల రూపంలో ఉపాధి కోల్పోతున్నామని టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాయబారపు సురేందర్, కోశాధికారి గట్ల బిక్షపతి అన్నారు.కేసముద్రం మున్సిపాలిటీ మార్కెట్ రోడ్ లో కేసముద్రం టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే సందర్భంగా శు క్రవారం టైలర్స్ అసోసియేషన్ జెండాను సంఘం అధ్యక్షుడు సోమ విజయ్ కుమార్ ఎగురవేశారు. కుట్టు మిషన్ సృష్టికర్త విలియం హెూవే కు పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టైలర్ ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేరు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయబారపు భూమయ్య, మండల అధ్యక్షుడు రాయబారపు హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి అడప రాజు, కోశాధికారి వెన్ను బిక్షపతి, కేసముద్రం టౌన్ అధ్యక్షుడు రామగిరి శ్రీనివాస్, కీర్తి వీరస్వామి, కొత్తకొండ యాదగిరి, కీర్తి సారంగపాణి, ఎండీ.పాషా, రఫీ, కీర్తి సమ్మయ్య, కీర్తి కొమురయ్య, వెన్ను ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు పనులను వెంటనే ప్రారంభించాలి.

**-ఉపాధి హామీ జాబ్ కార్డ్ ఉన్న భూమిలేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇవ్వాలి.**
**-తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్.**



**కేసముద్రం,ఫిబ్రవరి 28, (తరంగాలు)**
తెలంగాణ గిరిజన సంఘం ముఖ్య కార్యాకర్తల సమావేశం కేసముద్రం మున్సిపాలిటీలో ని హరిహర గార్డెన్లో జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్,మాట్లాడుతూ ఉపాధి హామీ కార్డు ఉండి భూమిలేని నిరుపేద ప్రతి కుటుంబానికి పని దినంతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు 20 రోజుల పని చేసిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందని చెప్పడం నిజంగా పేద కుటుంబాలకు ఇచ్చిన హామీని అమలు చేయకుండా మోసగించడం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఎటువంటి కండిషన్ లేకుండా భూమిలేని జాబ్ కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కే సముద్రం ప్రాంతంలో పసుపు పండించే రైతులు అధికంగా ఉన్నారు పసుపు బోర్డు పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్, నాయకులు గుగులోత్ కేస్య, జాటోత్ వెంకన్న,తదితరులు ఉన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# నేత్రపర్వంగా శ్రీ భవాని సహిత గణపేశ్వరుడి గ్రామోత్సవం







-పురవీధుల గుండా కొనసాగిన ఊరేగింపు
-మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు
-పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**గణపురం ఫిబ్రవరి 28 తరంగాలు:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివ కళ్యాణ మహోత్సవం అనంతరం శుక్రవారం సాయంత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరుని గ్రామోత్సవం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహిళల కోలాటాల మధ్య ఊరేగింపు నేత్రపర్వంగా కొనసాగింది .ఊరేగింపు మండల కేంద్రంలోని పురవీధుల్లో కొనసాగింది ఈ సందర్భంగా భక్తులు శ్రీ భవాని సహిత గణపేశ్వరుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఊరేగింపు సందర్భంగా భక్తులకు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, విజయ్ కుమార్ ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



# విద్యార్థులు శాస్త్రవేత్తలై సమాజానికి సేవలందించండి

-విద్యార్థులకు కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ పిలుపు
-మోడ్రన్ ఇఖ్రా స్కూల్ సివి రామన్ జయంతి వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 28(తరంగాలు):** శాస్త్రీయంగా ఆలోచించండి.. శాస్త్రవేత్తలై సమాజానికి సేవ చేయండి అంటూ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రామవరం ప్రాంతంలో ఉన్న మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి రామన్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సైన్స్ మానవ సమాజానికి చేస్తున్న మేలు తీరు ఆలోచించి ముందుకు పోవాలని పేర్కొన్నారు. సైన్స్ రంగంలో భారతీయ శాస్త్రవేత్తలు సార్ సి వి రామన్ ఎ బి జె అబ్దుల్ కలాం సుభాష్ చంద్రబోస్ మేరీ విలీయం చేసిన సేవలను కొనియాడారు. వారి భాటలో విద్యార్థిని విద్యార్థులు నడిచి దేశాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు.





ఈ సందర్భంగా చిన్నారులు చేసిన ప్రయోగాలు ఆలోచింపజేసాయి. విజ్ఞాన శాస్త్రం గొప్పతనాన్ని గురించి తెలుపుతూ చేసిన నృత్యం గానం విద్యార్థులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్, ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు నీలా, సరస్వతి, ప్రసన్న, విజయలక్ష్మీ, జేఫీషా, అనితా తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సంక్షేమానికి నిధులు కేటాయించండి

-ఇంటి స్థలంతో పాటు పెన్షన్ సౌకర్యం కల్పించాలి
-ఉచిత బస్సు ప్రయాణానికి చర్యలు చేపట్టాలి
-పది వేల కోట్లతో ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
-సీఎం రేవంత్ రెడ్డికి ఉద్యమకారుల విజ్ఞప్తి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 28(తరంగాలు):** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక నిధిని కేటాయించి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ టియుఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం పోస్ట్ కార్డు ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి ఉద్యమకారులు విజ్ఞప్తి చేయడం జరిగింది. తెలంగాణా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు పోస్ట్ కార్డ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టియుఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ రియాజ్, బండి రాజ గౌడ్



మాట్లాడుతూ ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని పేర్కొన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలలో భాగంగా 250 చదరపు గజాల స్థలం ఇంటికట్టుబడికి 5 లక్షల రూపాయలు ఉద్యమ కారులకు పెన్షన్ రూ.25000లు గుర్తింపు కార్డులు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. అంతేకాకుండా పది వేల కోట్లతో ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఐదు ఎకరాలలో హైదరాబాదులో ఉద్యమకారుల సంక్షేమ భవన్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టియుఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ రియాజ్ ఉద్యమకారులు బండి రాజ్ గౌడ్ శ్రీను సత్యనారాయణ వేణు మురళి కనకరాజు నరసయ్య వెంకటేశ్వర్లు స్వామి ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) ని సందర్శించిన.

జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ శ్రీ జాటోతు హుస్సేన్ నాయక్.





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 28 (తరంగాలు)** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పర్యటనలో భాగంగా జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ శ్రీ జాటోతు హుస్సేన్ నాయక్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) ని సందర్శించిన అనంతరం సౌత్ సెంట్రల్ జోనల్ మేనేజర్ పునీత్ కుమార్, మరియు వివిధ విభాగాల అధికారులు , మరియు ఎస్టి అసోసియేషన్, సభ్యులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఈ సమావేశంలో ఎల్ఐసి లో నెలకొన్ని ఉద్యోగుల సమస్యలు, ఇన్సూరెన్స్ పాలసీల వివరాలు వివిధ ముఖ్య అంశాలపై చర్చించడం జరిగింది.

# కేరళ హైస్కూల్‌లో ఘనంగా సైన్స్ ఎక్స్ పో






**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 28(తరంగాలు) ఖమ్మం :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కేరళ హైస్కూల్ లో శుక్రవారం ఘనంగా సైన్స్ ఎక్స్ పో ని నిర్వహించడం జరిగింది.ఈ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను కేరళ హైస్కూల్ డైరెక్టర్ బైరబోయిన సంపత్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం సంప్రదాయ బద్దంగా కాకుండా ఆధునిక ఆలోచనలను జోడించి విద్య ను అందించాలని తద్వారా వారిలో సృజనాత్మకత పెంపొందుతుందని పేర్కొన్నారు. విద్య అనేది ఉపన్యాస పద్ధతిలో కాకుండా చేయడం ద్వారా నేర్చుకోవడం అనే విధానంలో అందించడం జరగాలని,ఇలాంటి సైన్స్ ఎక్స్ పో లు పిల్లలలో నేను చేయగలను,నేను సాధించగలను అనే భావనలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్ లను సందర్శించి వారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేరళ హైస్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్,ఉపాధ్యాయులు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉచితంగా శిక్షణ, ఉద్యోగం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 28 (తరంగాలు)** హైద్రాబాద్ లో ప్రథమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతి, యువకులకు 45 రోజుల పాటు ఉచితంగా హెూటల్ మానేజ్మెంట్/ఆటోమోటివ్ 4 డబ్ల్యూ కార్ మెకానిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ లో శిక్షణ ఇచ్చి తర్వాత ఉద్యోగం కల్పించ బడును, శిక్షణ కాలంలో భోజనం, వసతి పూర్తిగా ఉచితం. శిక్షణ పూర్తి అయిన తర్వాత ఎన్ ఎస్ డి సి సర్టిఫికెట్ ఇవ్వబడును. శిక్షణ తీసుకొని ఉద్యోగం లో 100 కు పైనే స్థిర పడిన యువతీ యువకులు ఎందరో ఉన్నారు. మీరు ఈ అవకాశంన్ని వినియోగించు కొలగారు, వయస్సు 18 - 35 మధ్యలో ఉండాలి. ఈరోజు నుండి అడ్మిషన్లు ప్రారంభం. మరిన్ని వివరాలకై 9063484855 నంబరులో సంప్రదించవచ్చు.గమనిక: మీకు నచ్చిన ఏదైనా కోర్స్ ను తీసుకోవచ్చును, తర్వాత జాబ్ ఇప్పించబడును.

## ఆటో డ్రైవర్ కొండ నాగన్నకు అంబటి మహేందర్ రెడ్డి,చిలువేరు సమ్మి గౌడ్ పరామర్శ

-వారి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేత

-పేదలకు అపన్నహస్తం అందించే నాయకుడు చిలువేరు సమ్మయ్య, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్



**కేసముద్రం,ఫిబ్రవరి 28, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి గ్రామానికి చెందిన కొండ నాగన్న ఇటీవల రెండు కిడ్నీలు దెబ్బతిని కంటి చూపు మందగించడం తో ఆరు నెలల నుండి పూర్తిగా నారోగ్యానికి గురై రోజు తప్పించి రోజు డయాలసిస్ చేయించుకుంటున్న విషయం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్,ఓబీసీ సెల్ అధ్యక్షులు శీలం మునీష్ గౌడ్ వారికి తెలియజేయగా వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి నాగన్నను పరామర్శించారు డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల నాయకులు చి లువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని శరవాణిలో వైద్యులతో మాట్లాడి వారి ప్రస్తుత పరిస్థితులను అడిగి మెరుగైన వైద్యం అందించే విధంగా అన్ని విధాల మా సహాయ సహకారాలు ఉంటాయని భరోసా కల్పించి ఒకవేళ అవసరమైతే స్థానిక మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ సహాయ సహకారాలతోఎల్ ఓ సి ఇప్పిస్తామని, అతని కంటి లేజర్ ఆపరేషన్ కు అయ్యే ఖర్చు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండ సురేష్, మాజీ వార్డు సభ్యులు గోపాల నరేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గోపాల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి, కొండ చిన్న వెంకన్న, ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ శీలం మునిష్ గౌడ్,జి ఎం పి ఎస్ కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి తండ మహేష్,నర్రా అశోక్ వేముల శ్రీనివాస్,చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో బాణాల రాంబాబు మృతి

నివాళులు అర్పించిన పెద్ది స్వప్న



**నర్సంపేట ఫిబ్రవరి 28 తరంగాలు:**
నర్సంపేట పట్టణానికి చెందిన తాజా మాజీ కౌన్సిలర్ బాణాల ఇందిర భర్త బీ ఆర్ ఎస్ సీనియర్ నేత బాణాల రాంబాబు శుక్రవారం గుండెపోటుతో మరణించాడు.విషయం తెలుసుకున్న మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న రాంబాబు పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. రాంబాబు కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాంబాబు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాంబాబు పార్థివదేహానికి నివాళులు అర్పించిన వారిలో పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ, ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మాజీ కౌన్సిలర్స్, పట్టణ ఉపాధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ రెడ్డి స్వప్న



**నర్సంపేట ఫిబ్రవరి 28 తరంగాలు:**
మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థిక పరిపుష్టిని సాధించాలని మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సూచించారు. నర్సంపేట మండలంలోని రాజ పల్లె గ్రామంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అధ్యక్షతన మైత్రి మహిళా పొదుపు సంఘం 17వ వార్షికోత్సవ సభ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతి థిగా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న పాల్గొని మాట్లాడారు. ఆర్థిక క్రమశిక్షణ పొదుపు ద్వారానే మహిళాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు కుటుంబ బాధ్యతలు నిర్వహించే మహిళలు ఐక్యమత్యంతో పొదుపును పాటించడం వలన కుటుంబం తద్వారా సంఘం మరియు గ్రామం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గత 17 సంవత్సరాలుగా గ్రామ మహిళలంతా కలిసి ఒకే కుటుంబ సభ్యులుగా క్రమశిక్షణతో సంఘాన్ని నడపడం నాకు వ్యక్తిగతంగా ఎంతో స్ఫూర్తినిచ్చిందని అన్నారు. భవిష్యత్తులో సంఘం మరింత ఆర్థిక అభివృద్ధి చెందాలని కోరుతూ సంఘ బాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మైత్రి పొదుపు సంఘం బాధ్యులు, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యావేత్త సివి రామన్ సేవలు మరువలేనివి






-విద్యార్థులు సైంటిస్టులుగా రాణించాలి

-సైన్స్ నిత్య జీవితంలో ముఖ్యమైన అంశంగా మారింది

-శ్రీ రాగా స్కూల్ నిర్వాహకులు మల్లారపు కవిత వరప్రసాద్

-శ్రీ రాగా ప్లే అండ్ హై స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28(తరంగాలు):**
భారతీయ భౌతిక శాస్త్రవేత్త రచయిత విద్యావేత్త సివి రామన్ సేవలు మరువలేనివని శ్రీ రాగా ప్లే అండ్ హై స్కూల్ యాజమాన్యం నిర్వాహకులు మల్లారపు వర ప్రసాద్ మల్లారపు కవితలు పేర్కొన్నారు. కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని మేదరబస్తిలో ఉన్న శ్రీ రాగా ప్లే అండ్ హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా పాఠశాల యాజమాన్యం మల్లారపు వర ప్రసాద్ మల్లారపు కవితలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివి రామన్ నా మతం నా ఆరాధ్య దైవం సైన్స్ అన్నారనిరామన్ ఎఫెక్టు ఫలితమే ఈ జాతీయ సైన్స్ దినోత్సవం అని అన్నారు. ఎంతోమంది సైంటిస్టులు ఈ ప్రపంచానికి విలువైన విజ్ఞానం అందించారని సైన్స్ నిత్య జీవితంలో ఓ ముఖ్యమైన అంశంగా మారిందన్నారు.ఈ నాటి విద్యార్థులే రేపటి భావి భారత సైంటిస్తులని వారు పేర్కొన్నారు. రామన్ అక్టోబరు 6-1932న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లాలో జన్మించినట్లు తెలిపారు. ఆయన పోస్టు గ్రాడ్యుయేషన్ చేసిన తరువాత అణు పరిశోధనా కేంద్రంలో చేరడం జరిగిందన్నారు. కల్పాక్కంలోని ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్ లో పనిచేసినట్లుగా చెప్పారు. అక్కడ ఆయన ఫిజిక్స్ ఎలక్ట్రానిక్స్ ఇనుస్ట్రుమెంటేషన్ గ్రూపుకు డైరక్టరుగా ఉన్నాడని పేర్కొన్నారు. కండెన్సేషన్ మేటర్ ఫిజిక్స్ పై పరిశోధనలు చేసి 1966లో ముంబై విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి అందుకున్నట్లు చెప్పారు. తరువాత ఆయన డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్మెంటు ఆర్గనైజెషన్(డి.ఆర్.డి.ఒ) అడ్వాన్స్డ్ న్యూమెరికల్ రీసెర్చ్ అండ్ అనాలసిస్ గ్రూపుకు డైరక్టరుగా నియమితులైనట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగంలో పదవీవిరమణ చేసిన తదుపరి ఆయన సత్యసాయి విశ్వవిద్యాలయంలో ఉప కులపతిగా తన సేవలందించినట్లు తెలిపారు. వెంకటరామన్ డి.ఆర్.డి.ఓ లో ప్రొఫెసర్ గా ఉన్న కాలంలో ఆయన అనేక పరిశోధనలు చేసినట్లు చెప్పారు. వాటిలో న్యూట్రాన్ల పరిక్షేపణ లాటిస్ డైనమిక్స్ పదార్థ యాంత్రిక ధర్మాలు స్ఫటిక రహిత స్థితి వంటివి తదితర ముఖ్యమైన పరిశోధనలు అతి పెద్ద స్థాయిలో ఉన్న తార్కిక వలయాలు, సాంకేతిక బదిలీ వంటి అంశాలలో ఉపయోగపడ్డాయని తెలిపారు. విద్యార్థులు సివి రామన్ ను ఆదర్శంగా తీసుకొని సైంటిస్టులుగా ఎదగాలన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని హై స్కూల్ విద్యార్థులకు ఉపన్యాస పోటీలు సైన్స్ ఎక్సిబిట్స్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జాహ్నవి,రీషిత్ రాణా, నిహాల్, కార్తీక్ లు బహుమతులు గెలుచుకున్నారు. అదేవిధంగా ప్లే స్కూల్ చిన్నారుల ఫాన్సీ డ్రెస్సులు అలరించాయి. వీరలో సర్ సి వి రామన్ గా హుస్సేన్,అబ్దుల్ కలాం లా చైత్రికలు ఫాన్సీ డ్రెస్సుల్లో వచ్చారు. ఈ కార్యక్రమం ఆకట్టుకుంది. తర్వాత యాజమాన్యం సైన్స్ ఉపాద్యాయులు సర్వేశ్వరరావు రేష్మాలను బహుమతులతో సత్కరించింది. ఈ కార్యక్రమంలో రాంబాబు కౌసర్ శోభా జ్యోతి రాంసింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నవ లిమిటెడ్ సేవలు హర్షనీయం










-శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం అభినందనీయం

-సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి

-భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

-శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేత

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 28(తరంగాలు):**
నవ లిమిటెడ్ సేవలు నిరుద్యోగులకు గొప్ప వరమని ఇనిస్టిట్యూట్లో అనేక మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం అభినందనీయమని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. నవ లిమిటెడ్ పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన నవ మహిళా సాధికార కేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ జితేష్ పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న మహిళలతో కలెక్టర్ మాట్లాడి శిక్షణ ఉపాధి తీరును అడిగి తెలుసుకోవడం జరిగింది. తాటాకులతో ఇంటికి అవసరమైన గృహ అలంకరణ వస్తువులకు మంచి డిమాండ్ ఉందని ఈ శిక్షణ ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వృత్తి విద్యా శిక్షణ కేంద్రం ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు గొప్ప వరమని ఈ అవకాశం ఉపయోగించుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. నవ లిమిటెడ్ జనరల్ మేనేజర్ సి.ఎస్ ఆర్ ఎంజిఎం ప్రసాద్ మాట్లాడుతూ నవ ఓకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో ఇప్పటివరకు 1711 మందికి పైగా వివిధ కోర్సులు శిక్షణ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. వీరికి సింగరేణి కేటీపీఎస్ బీహెచ్ ఈఎల్ వంటి ప్రముఖ సంస్థలలోను అలాగే కిరీబ్బిబిల్డింగ్ ఎంటార్ హెరిటేజ్ మొదలైన ప్రైవేట్ సంస్థలలో కూడా ఉద్యోగ అవకాశాలు లభించాయి అని తెలిపారు. అనంతరం ఎలక్ట్రిషన్ లో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు సందీప్, ముజమిళ్ మాట్లాడుతూ తమకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడిందని అని పేర్కొన్నారు. అనంతరం నవ ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నందు ఎలక్ట్రికల్ ఆర్ అండ్ ఏసీ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు యోగ్యత పత్రాలను కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సంజీవరావు, చీఫ్ లైజెన్ ఆఫసర్ కాదేరంద్ర బాబు, చీఫ్ ట్రైనర్ పి.సాంభశివరావు, సి.హెచ్ శ్రీనివాసరావు,యు.ఎస్. ఎన్ శర్మ, రామకృష్ణ, సాయి, శ్రావణ్, శ్యామ్, అలీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళ సమస్యను రాష్ట్ర సమస్యగా భావిస్తాం

**-త్వరలో ముఖ్యమంత్రిని కూడా కలుస్తాం**
**-సమిష్టిగా పోరాడి జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలను సాధించుకుందాం**
**-టియుడబ్ల్యుజె(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె.రాంనారాయణ**
**-ఉద్యమం ద్వారానే ఇళ్ళ స్థలాలను సాధించుకుందాం:ఆకుతోటఆదినారాయణ**
**-జిల్లాలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం పోరాడుద్దాం:పల్ల కొండల్ రావు**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 27(తరంగాలు) ఖమ్మం:**
ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను రాష్ట్ర సమస్యగా భావించి రాష్ట్ర స్థాయిలోకూడా తాము కోట్లాడుతామని టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ అన్నారు.శుక్రవారం జెడ్పి అతిధిగ్రహంలోజరిగిన జిల్లా కేంద్ర పాత్రికేయుల ముఖ్యుల సమావేశంలో మాట్లాడ్తూ రెండు దశబ్ధాల తరువాత గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేస్తూజివోను జారీ చేసి స్థలాన్ని కేటాయిస్తే ప్రస్తుత ప్రభుత్వం వాటిని మంజూరు చేయకుండా కాలయపన చేయాడాన్ని అభ్యంతరం పెట్టారు.రాష్ట్రంలోని జర్నలిస్టులంతా ఖమ్మం వైపు చూస్తున్నారని సమాచార శాఖ మంత్రి ఈ జిల్లాకు చెందిన వారైనప్పటికి జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు.సమాజహితం కోసం సేవలు అందిస్తున్న జర్నలిస్టులు నిరుపేదలు అయినప్పటికి వారికి ఉచితంగా భూమి ఇవ్వడం లేదని ప్రభుత్వ మార్కెట్ విలువకే జర్నలిస్టులు భూమిని కొనుకుంటున్నారనే విషయాన్ని మంత్రులు విస్మరించరాదన్నారు.జిల్లాలో ముగ్గురు మంత్రులు అందులో కీలక శాఖలు కలిగిన ఈజిల్లాలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపకపోవడం బాధకరమన్నారు.ప్రస్తుత ప్రభుత్వం తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని కూడా పొందిపర్చినందునా ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి జర్నలిస్టుల పక్షపాతిగా నిలవాలని సూచించారు.సుప్రింకోర్టు తీర్పు పై ఇంకా లోతుగా ఆధ్యాయం చేయాల్సిన అవసరం ఉందని,అయినప్పటికి ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను రాష్ట్ర సమస్యగా భావించి ఇళ్ళ స్థలాలు ఇతర అంశాలపై త్వరలో ముఖ్యమంత్రిని కూడా కలుస్తామన్నారు.మంత్రులు దిగివచ్చి జర్నలిస్టులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటే మంత్రులను జర్నలిస్టుల కుటుంబాలు గుండెలో పెట్టుకుంటారని లేదంటే ఆందోళన బాట పట్టుతామన్నారు.చరిత్రలో పోరాటం చేయకుండా ఏ సమస్య పరిష్కారం కాలేదనే నగ్న సత్యాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఖమ్మం నగర జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలే కాకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో పనిచేసే అర్హులైన జర్నలిస్టులదరికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలనే డిమాండ్ తో ప్రత్యక్ష కార్యచరణకు జర్నలిస్టులంతా సిద్ధం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.మీడియా అకాడమి చైర్మన్ గా కె శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వంలో ఉన్నప్పటికి జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్యమవైపే పయనిస్తామన్నారు.ఇళ్ళ స్థలాలతో పాటు అక్రిడేషన్లు,హెల్త్ కార్డులు ఇతర సమస్యలపై ప్రభుత్వంపై పోరాడుతామన్నారు.జర్నలిస్టులంతా ఐకమై లక్ష్యం వైపు పయనించాలన్నారు.టియుడబ్ల్యుజె టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడ్తూ ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలను సాధించేందుకు దశలవారిగా పోరాటమే శరణ్యమన్నారు. ఖమ్మంతోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరికి కూడా ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఖమ్మం నగరంలోని జర్నలిస్టుల్లో అర్హులైనవారందరికి హౌజింగ్ సోసైటీ సభ్యత్వం ఇవ్వాలని సూచించారు.కొంత మందిని హౌజింగ్ సోసైటిని చంపాలని చూస్తున్నారని కాని జర్నలిస్టులంతా కలిసి ఈ సోసైటిని రక్షించుకోవాలని కోరారు.టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండల్ రావు మాట్లాడ్తూ ఖమ్మంజిల్లాలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటికి చాలా సార్లు మంత్రులను కలిశామని అయినప్పటికి పట్టించుకోవడం లేదని,సుప్రింకోర్టు తీర్పు పేరుతో కాలయాపన చేస్తున్నందునా ఉద్యమబాట పట్టడమే సరైన మార్గమని ఆయన అన్నారు.ఖమ్మం నగరంతో జిల్లాలోని అన్ని మండలాల విలేఖర్ల సమస్యపై కూడా అన్ని యూనియన్లు కలిసికట్టుగా ఉద్యమించాలన్నారు.టియుడబ్ల్యుజె ఐజెయు ఖమ్మంజిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు.రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్,స్థంభాద్రి హౌజింగ్ సోసైటి ఉపాధ్యక్షులు మైసా పాపారావు, కోశాధికారి వై సాంబశివరావు,డైరెక్టర్ పి వి సత్యనారాయణతో పాటు పాత్రికేయ మిత్రులు మైనోద్దిన్, నామ పురుషోత్తం, పసుపులేటి సత్యనారాయణ, ఎం ఉపేందర్, గుద్దేట్టి రమేశ్ బాబు, చెరుకుపల్లి శ్రీనివాసరావు,కళ్యాణ చక్రవర్తి,గోసుల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో గర్భవతిని చేసిన వ్యక్తి పై కేసు నమోదు

**పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసిన వ్యక్తి**



**పాలేరు ఆర్సీ,28 ఫిబ్రవరి,తరంగాలు:**
ప్రేమ పేరుతో గర్భవతిని చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేశారు పోలీసులు. తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన కొమ్ము శ్రావణి(25) ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కొమ్ము శ్రావణికి గత నాలుగు సంవత్సరాల క్రితం వివాహం అయినది.వివాహమైన 16 రోజులకే తన భర్త వేరే మహిళతో వెళ్ళిపోవడంతో తన తల్లిదండ్రులతో కలిసి ఉంటున్నది.గత రెండు సంవత్సరాలుగా ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు గ్రామానికి చెందిన తన మేనత్త కొడుకైనా చిర్ర మహేష్ తమ ఇంటికి వస్తూ పోతూ ఉండేవాడని,తనంటే ఇష్టమని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వాడుకొని గర్భవతిని చేసి,పాప జన్మించిన తర్వాత తనకు ఎలాంటి సంబంధం లేదని,ఆ పాప తనకు పుట్టలేదని చెబుతున్నాడని తెలిపింది.మూడు నెలల పాపను తీసుకుని మహేష్ ఇంటికి వెళ్ళగా, మహేష్,అతని తల్లిదండ్రులు,చెల్లెలు అందరూ కలిసి నువ్వు మా ఇంటికి రావద్దని,వస్తే నిన్ను చంపుతామని బెదిరించారుని బాధితురాలు తెలిపింది.తనని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన చిర్ర మహేష్,అతని కుటుంబ సభ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా తిరుమలాయపాలెం ఎస్ఐ కూచిపూడి జగదీష్ వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**సామాజికవేత్త డాక్టర్ రాజు**





**మిర్యాలగూడ ఆర్సీ, 28ఫిబ్రవరి,తరంగాలు:**
విద్యార్థుల్లో రానురాను శాస్త్ర దృక్పథం లోపిస్తుందని సరైన శాస్త్రీయత అలవర్చుకొని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదిగినప్పుడే భారతదేశం మరింత అభివృద్ధి చెందగలదని సామాజికవేత్త డాక్టర్ రాజు అన్నారు.శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవము పురస్కరించుకొని జన విజ్ఞాన వేదిక స్థానిక మిర్యాలగూడలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సైన్స్ డే ఉత్సవాలలో ఆయన పాల్గొని మాట్లాడారు.అనంతరం తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో విద్యపై ఎక్కువగా ఖర్చు పెడుతూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకుంటుంటే సాంప్రదాయాల పేరుతో నానాటికీ మూఢ విశ్వాసాలు పెరుగుతున్నాయని మూఢ విశ్వాసాలు నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. సమూహా రిటర్న్ ఫోరం ఉమ్మడి జిల్లా కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాలలో పరిశోధన శాల లను నిర్మించి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేసినప్పుడే పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందని అన్నారు. తదనంతరం జన విజ్ఞాన వేదిక నిర్వహించిన జీవ పరిణామం మనిషి పుట్టుక అనే వ్యాసరచనలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు మెమొంటో ప్రశంస పత్రాలు అందజేశారు. బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిట్స్ తయారు చేసి ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు జె కొండల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, చీదెళ్ల యాదయ్య, సాంస్కృతిక సారధి కళాకారులు ఆర్ వి ప్రతాప్, సలాకర్,పాఠశాల టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 30 రోజుల్లో పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ఇంటర్ పరీక్షలు,ఎల్.ఆర్.ఎస్.పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్**
**-వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్,అదనపు కలెక్టర్ లు**





**ఖమ్మం జిల్లా బ్యూరో/ ఫిబ్రవరి 28(తరంగాలు) ఖమ్మం :**
30 రోజుల్లో పెండింగ్ లో ఉన్న 70 వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,ఇంటర్ పరీక్షల నిర్వహణ,ఎల్.ఆర్.ఎస్.పై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,పోలీస్ కమిషనర్ సునీల్ దత్,అదనపు కలెక్టర్లు డా.పి.శ్రీజ,పి.శ్రీనివాసరెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ,ఎల్ఆర్ఎస్ పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఇంటర్ పరీక్ష కేంద్రాలలో ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని,పరీక్షలు సజావుగా నిర్వహించాలని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసిందని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ రెవెన్యూ,ఇరిగేషన్,టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి బృందంగా పని చేస్తేనే ఎల్ఆర్ఎస్ లో పురోగతి సాధ్యమని అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, తహసిల్దార్, ఎంపిడిఓ,ఎంపీఓ,సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని కలెక్టర్ అన్నారు.జిల్లాలో 70 వేల ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందని, ప్రతి రోజు ఎంత మేరకు దరఖాస్తులు పరిష్కరించవచ్చు పరిశీలించి,ప్రతి బృందానికి లక్ష్యాలు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు.పనుల పురోగతిని కలెక్టర్ గా తాను ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని,30 రోజుల వ్యవధిలో 70 వేల దరఖాస్తుల ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు.9 వేల ఎల్.ఆర్.ఎస్.దరఖాస్తులను జిల్లాలో ఆమోదించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ .క్రమబద్ధీకరణ లేని పక్షంలో అక్రమ నిర్మాణాల తొలగింపు ఉంటుందని,నిర్మాణాలకు అనుమతి ఉండదని వారిని ఫాలో అప్ చేయాలని కలెక్టర్ సూచించారు.మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి సజావుగా నిర్వహించాలని తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగునీరు అందించాలని,పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలని,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని,ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు,కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది,ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా,డిపిఓ ఆశాలత,డిఎం & హెచ్ఓ డా.కళావతి బాయి,ఆర్డీవోలు నరసింహా రావు,ఎల్.రాజేందర్,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు,ఆర్టిసి,ఇతర శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎంజేపీ గురుకులంలో జాతీయ సైన్స్ దినోత్సవం



**చేవెళ్ల, తరంగాలు**
మొహీనాబాద్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జంగం నరేష్, మాట్లాడుతూ.. సివి రామన్ సేవలు దేశానికే గర్వకారణం అని సర్ సి.వి.రామన్ విజ్ఞాన శాస్త్రానికి అందించిన అమూల్యమైన సేవలు, భారతదేశానికి గర్వకారణం. ఆయన రామన్ ఎఫెక్ట్ ద్వారా శా. య పరిశోధనలో నూతన మార్గాలను సృష్టించి, భౌతిక శాస్త్రా అభివృద్ధికి, భారతదేశంలో సైన్స్ టెక్నాలజీ ప్రోత్సాహానికి ఆయన చూపిన నిబద్ధత, ఈ రంగంలో యువతకు మార్గదర్శకంగా మారిందని సివి రామన్ ఆదర్శంగా, యువత విద్యార్థులు తీసుకొని సైన్స్ ని అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల జీవితాలలో మార్పు దిశగా అడుగులు

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును మహిళా సమాఖ్యలు పరిశీలించాలి
-గౌతమి జిల్లా మహిళా సమాఖ్య సాధారణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 28(తరంగాలు) ఖమ్మం :**
మహిళల జీవితాలలో మార్పు దిశగా ఖమ్మం జిల్లాలో అడుగులు పడ్డాయని,భవిష్యత్తులో మహిళా అభివృద్ధికి మరింత మెరుగ్గా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు.శుక్రవారం స్థానిక టేకులపల్లిలో నిర్వహించిన గౌతమి జిల్లా మహిళా సమాఖ్య సాధారణ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఆస్పత్రిలో అందుతున్న సేవలు,ఏవైనా సమస్యలు ఉన్నాయా,డాక్టర్లు సరిగ్గా చూస్తున్నారా,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల పనితీరుపై,బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో మహిళలతో వివిధ అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళలతో మాట్లాడుతూ...ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ కోసం నిర్దేశించిన సమయంలో వైద్యులు తప్పకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో హాజరవుతున్నారో లేదో గమనించి సమాచారం అందించాలని కలెక్టర్ మహిళా సమాఖ్య సభ్యులను కోరారు.ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి నైపుణ్యం గల వైద్యులు,మందులు,ఆధునిక పరికరాలు ఉచితంగా వైద్యం చేసేందుకు అందుబాటులో ఉన్నాయని అన్నారు.ప్రజలు మరింతగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను వినియోగించుకోవాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ఎవరైనా వైద్యులు వైద్యం చేయకుండా ప్రైవేట్ క్లినిక్ కు రిఫర్ చేయడం వంటివి చేస్తే సదరు వైద్యుల వివరాలు తన దృష్టికి తీసుకొని రావాలని,మీ పేరు బయటకు రాకుండా సంబంధిత వైద్యాధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు.ప్రపంచంలో మహిళలు అనేక విజయాలు సాధిస్తున్నప్పటికీ కొంతమంది మగపిల్లలు మాత్రమే కావాలని కోరుకుంటున్నారని,అటువంటి వారికి ఏ ఆసుపత్రి, ఏ వైద్యుడు అయినా,వేరే ఎవరైనా సహకరిస్తున్నట్లు, ఆడపిల్ల కాబట్టి అబార్షన్ చేయించుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే ఆ సమాచారాన్ని అందజేయాలని,చట్టరీత్యా వారిపై ఏ చర్యలు తీసుకోవాలో ఖచ్చితంగా తీసుకుంటామని,సమాచారం అందించిన వారి పేరు బయటికి రాదని వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.ఆడపిల్ల ఇంటికి,సమాజానికి,జాతికి విలువైన ఆణిముత్యం అని,ఆడపిల్లల సంఖ్య పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.మహిళా సమాఖ్యలో ఉన్న సభ్యులలో ఎవరి ఇంట్లో నైనా ఆడపిల్ల పుడితే తనను పిలవాలని,సంతోషంతో వచ్చి ఆ చిన్నారిని ఆశీర్వదిస్తానని,ఆ అవకాశం తనకు కల్పించాలని కలెక్టర్ కోరారు.ఇందిరా మహిళా శక్తి యూనిట్లు,మహిళ డైరీ,మహిళా మార్ట్ ఏర్పాటు ద్వారా ఖమ్మం జిల్లాలో మహిళా సాధికారతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.రాష్ట్రంలో ఏ ఇతర జిల్లాల్లో లేని విధంగా మన ఖమ్మం జిల్లాలో మహిళా గ్రూపులు యాక్టివ్ గా పని చేస్తున్నాయని కలెక్టర్ అభినందించారు.మన పని తీరుతో 10 సంవత్సరాల కాలంలో మహిళల జీవితాల్లో అద్భుతమైన మార్పు వస్తుందని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న డిసిపిఓ విష్ణువందన,డిఎంసీ డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమ్రీన్ లు బేటి బచావో బేటి పడావో కార్యక్రమం కింద చేపట్టే పనులను వివరించారు.జిల్లాలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా చేస్తున్న పనులను మహిళా సమాఖ్య సభ్యులకు వివరించారు. బాల్యవివాహాలు,బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు మహిళలు తమ వంతు సహకారం అందజేయాలని కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్ లు సీజన్ వ్యాధుల పట్ల అవగాహన,సీజన్ మారే సమయంలో మన శరీరం ఆ మార్పులను తట్టుకోవడానికి సిద్ధంగా లేకపోవడం వల్ల వెంటనే వచ్చే వ్యాధులు గురించి,ప్రధానంగా జలుబు, దగ్గు,జ్వరం, కాళ్ల నొప్పులు,తుమ్ములు,వాంతులు,విరోచనాలు వంటివి సీజన్ మారే సమయంలో అధికంగా వస్తాయని,సీజన్ మారే సమయంలో జాగ్రత్తలు తెలుపుతూ,వేడివేడి ఆహార పదార్థాలను మాత్రమే స్వీకరించాలని,గోరువెచ్చని నీటిని త్రాగాలని,ఆకుకూరలు పండ్లు ఎక్కువగా తీసుకోవాలని వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని,ఏదైనా అస్వస్థత ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స చేసుకోవాలని అన్నారు.రాబోయే వేసవికాలం దృష్ట్యా వేడి గాలులు,వడదెబ్బతో జాగ్రత్తగా ఉండాలని,వేడి గాలుల కారణంగా శరీరంపై వేడి దద్దుర్లు,తలనొప్పి,కండరాల నొప్పి,వికారం తల తిప్పుట విపరీతమైన దప్పిక,చెమట,అలసట వంటి అనేక వ్యాధులు వస్తాయని అన్నారు.ఉదయం 11 గంటల తర్వాత బయటకు వెళ్ళవద్దని,గొడుగు,రూమాల్ తలపాగ ధరించాలని,తరచూ మంచినీళ్లు త్రాగాలని,ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉచితంగా అందిస్తున్నామని,ప్రజలకు వడదెబ్బ వల్ల అనారోగ్యం సంభవిస్తే వెంటనే సమీప డాక్టర్లను సంప్రదించి చికిత్స పొందాలని తెలిపారు.మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,చేతులను కడుక్కోవడం వల్ల సగం వ్యాధులు రావని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్,బేటి బచావో,బేటి పడావో గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య,అదనపు డిఆర్డీవో నూరోద్దీన్,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు,సంబంధిత శాఖల అధికారులు,మహిళా సమాఖ్య సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి





**కేసముద్రం, ఫిబ్రవరి 28, (తరంగాలు)**
ఇటీవల అకాలంగా మరణించిన ఉప్పరపల్లి గ్రామానికి కంది సుమన్, చెవు భద్రయ్య ల కుటుంబలను కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాల సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అకాలంగా మృతి చెందిన వారి మరణం తీరని లోటు అని తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రావుల మురళి,చిదురాల వసంతరావు, శ్రీనివాస్ రెడ్డి, ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు,అడప రమేష్, మెట్టు రవీందర్, వెంకన్న, తండ రామయ్య,కోమాకుల రమేష్,తండ సంపత్,సత్యనారాయణ, నగేష్, సుధాకర్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## శనిగరం మాజీ ఉప సర్పంచ్ బిజెపిలో చేరిక



**నర్సంపేట ఫిబ్రవరి 28 తరంగాలు:**
నల్లబెల్లి మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు బూర కృష్ణ గౌడ్ శుక్రవారం బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ కు కాషాయ కండువా కప్పి బిజెపిలోకి రాణా ప్రతాప్ రెడ్డి ఆహ్వానించారు అనంతరం రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ద్వారా నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందుతున్నారని బిజెపి పార్టీ పట్ల విశ్వాసం పెరిగి పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో బిజెపి యువతకు పెద్దపీట వేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పిస్తుందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు పెరుమాండ్ల కోటి, వల్లే పర్వతాలు, యువమోర్చా నాయకులు విగ్నేష్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ





**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 27(తరంగాలు) ఖమ్మం:**
పీడిత వర్గాల సానుభూతిపరులు అగ్రకులాల్లో ఉన్న ప్రజాస్వామ్యవాదులు. మార్చి 1 శనివారంఉదయం 11 గంటలకు మాదిగ అమరవీరుల సంస్మరణ సభ వైరా రింగ్ రోడ్ సెంటర్లో జరగనున్నది. మాదిగ జాతి బిడ్డలు విలువైన ప్రాణాలకు నివాళులు అర్పిద్దాం.మాదిగ అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి.మాదిగ జాతి హక్కుల సాధన కోసం మాదిగ జాతికి రావాల్సిన న్యాయమైన వాటా దక్కాలని.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఎవరి వాటా వాళ్లకు పంచుకోవాలనే నినాదంతో 30 ఏళ్ళు గా కొనసాగిన పోరాటం ఇది.మాదిగ బిడ్డలు హక్కుల కోసం అమరులయ్యారు.గాంధీ భవన్ ముట్టడిలో మాదిగ బిడ్డలు మంటల్లో కాలిపోయారు.పోలీసుల తొక్కిసలాటలో జాతి బిడ్డలు ప్రాణాలను వదిలారు. తూటాలకు లాఠీలకు అమరులయ్యారు.జాతి బిడ్డలు వారి ఆశయమైన వర్గీకరణ అతి త్వరలో అమలు కాబోతున్న తరుణంలో వాళ్ళ ను స్మరించుకుంటూ జాతి బిడ్డలు చేసిన త్యాగాలను ప్రతి సంవత్సరం మార్చి 1 న మాదిగ అమరవీరుల సంస్మరణ సభను జరుపుకుంటున్నాము.మాదిగ సమాజం వారి త్యాగాలు గుర్తించాలని వారికి నిజమైన నివాళులర్పించాలని వైరా మండల మాదిగ,ఉప కులాలు ప్రజలను కోరడమైనది. సామాజిక ఉద్యమ నమస్కారాలతో వైరా మండల కమిటీ అనుబంధ సంఘాలు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నిర్ణయించింది.ఈ కార్యక్రమంలో కోట కోటేశ్వరరావు మాదిగ,కంచర్ల వెంకటేశ్వర్లు మాదిగ,మాగంటి బాబు మాదిగ,మోదుగు రమేష్ మాదిగ,కారుమంచి వెంకన్న మాదిగ,కర్ణ రమేష్ మాదిగ,ఇండ్ల వెంకట్ మాదిగ,తేళ్లూరి పుల్లారావు మాదిగ,వేల్పుల ఆనంద్ రావు మాదిగ,వేల్పుల రాజు పాల్గొన్నారు.మాదిగ అమరవీరుల సంస్మరణసభ జయప్రదం చేయాలని కోరారు.

# విద్యార్థులకు బెల్ట్స్, సర్టిఫికేట్స్ అందజేత







**మిర్యాలగూడ ఆర్సీ, 28ఫిబ్రవరి, తరంగాలు :**
మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం నందు సుమన్ షోటోఖాన్ కరాటే అకాడమి ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్స్ , సర్టిఫికేట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి-బీఎల్ఆర్, హీరో సుమన్ పాల్గొని కరాటే నేర్చుకున్న విద్యార్థులకు బెల్ట్స్ మరియు సర్టిఫికేట్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరాటే శిక్షణ ద్వారా మనలో ఆత్మస్థైర్యం పెరగడంతో పాటు శారీరకంగా మానసికంగా చాలా చురుకుగా ఉంటారని అన్నారు.ముఖ్యంగా ఆడపిల్లకు కరాటే శిక్షణ ఇవ్వడం ద్వారా వారి ఆత్మరక్షణ కోసం బాగా సహాయపడుతుందని అన్నారు. ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న మాస్టర్స్ కి ఈ కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఆర్ బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు..

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# టైలర్ షాపులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

**-వరంగల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్**
**-ఘనంగా టైలర్స్ డే ఉత్సవాలు**



**నెక్కొండ,పీబ్రవరి 28( తరంగాలు ):** టైలర్ షాపులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని మెరుగు సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ అన్నారు.శుక్రవారం ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో మేరుగు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ జెండాను ఆవిష్కరించారు.నెక్కొండ మండల మెరుగు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కీర్తి వెంకటేశ్వర్లు, కొత్తకొండ గణేష్ ఆధ్వర్యంలో మెరుగు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ హాజరై కుట్టు మిషన్ ను ఆవిష్కరించిన విలియమ్స్ హౌవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టైలర్స్ డే జెండాను ఆవిష్కరించారు.ఈసందర్భంగా వరంగల్ జిల్లా మేరుగు సంఘం అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మాట్లాడుతూ కుట్టు మిషన్ ను కనిపెట్టిన విలియమ్స్ హౌవ్" జయంతిని ప్రపంచ టైలర్స్ డే గా జరుపుకుంటున్నామని అన్నారు.కుట్టు మిషన్ పై ఆధారపడి చాలామంది ప్రజలు జీవిస్తున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. టైలర్ షాపులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వాలని, టైలర్ పని చేస్తున్నప్పుడు చూపు మందగిస్తున్న0దున 50 సంవత్సరాలు నిండిన టైలర్స్ లకు ఆసరా పింఛన్లు మంజూరు చేసి, ప్రభుత్వం అందుకోవాలని కోరారు. రెడీమేడ్ దుస్తులు వచ్చి, కుట్టు మిషన్ మీద ఆధారపడి జీవిస్తున్న పొట్టగొడుతున్నారని, అలాంటి వారికి ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేరుగు సంఘం నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, మేరుగు జిల్లా ఉపాధ్యక్షులు కొత్తకొండ విద్యాసాగర్ మేరు, పట్టణ ప్రధాన కార్యదర్శి రామగిరి సతీష్ మేరుగు, కోశాధికారి గట్ల వరుణ్ మేరుగు,మేరుగు సంఘం నాయకులు కీర్తి ఉప్పలయ్య మేరుగు, పొడిసెట్టి సత్యం మేరుగు, కీర్తి సురేష్ మేరుగు,కీర్తి కుమార్ మేరుగు , పెండ్యాల రాజు మేరు,కీర్తి శ్రీనివాస్ మేరుగు, కీర్తి యాదగిరి మేరుగు ,రామగిరి నరేష్ మేరుగు.కీర్తి మోహన్ మేరు, సంఘ రాజేష్ మేరు, ఎస్ కే యాకూబ్, తేజావత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ప్రమాద బీమా కల్పించడం సంతోషకరం

**-కలెక్టర్ సత్య ప్రసాద్**
**-టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టుల అటాక్స్ కమిటీ పునరుద్ధరించడానికి వినతి పత్రం అందజేత..**



**తరంగాలు ప్రతినిధి/ జగిత్యాల ఫిబ్రవరి 28** జర్నలిస్టులపై దాడులకు సంబంధించిన కమిటీని పునరుద్ధరించాలి అని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్య ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగొని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అంద చేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను సభ్యులకు ఈరోజు కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ..జర్నలిస్టులకు టి.ఎస్.జే.యు ఇస్తున్నటువంటి 5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా ఇవ్వడం ఆ సంతోషకరం అని అన్నారు.విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ...జర్నలిస్టులకు గల సమస్యలను మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ నీ కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,రాష్ట్రా ఆర్గనైజింగ్ సెక్రటరీ అవునూరి సంపత్, కోరుట్ల నియోజకవర్గ కమిటీ గౌరవ అధ్యక్షులు దీకొండ మురళి,అధ్యక్షులు జోరిగే శ్రీనివాస్,ఉపాధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, కోశాధికారి ఓంకారి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కోయాల్కర్ నరేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ దివాకర్,మీడియా ఇంచార్జి నన్నాపురజ్ రవిరాజ్, ఈసీ మెంబర్లు పండిత్ రాజేందర్, సయ్యద్ ఫిరోజ్,గట్ల శ్రీనివాస్,దూది గణేష్,సభ్యులు మద్దెనపల్లి నాగేష్,బెజ్జరాపు శ్రీకాంత్,దగ్గుల అశోక్,బెజ్జరాపు శ్రీనివాస్,చొక్కాల రవీందర్,సుద్దాల హరీష్,వెంకటరమణ,గుండవేణి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి రబీ ధాన్యం కొనుగోలులో రైతులకు అండగా ఉండాలి





**-మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బీఎల్ఆర్**

**మిర్యాలగూడ ఆర్సీ, 28ఫిబ్రవరి,తరంగాలు:** రానున్న యాసంగి రబీ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా ప్రతీ ఒక్క రైస్ మిల్లర్ ధాన్యం కొనుగోలు చేయాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బీఎల్ఆర్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నందు రైస్ మిల్స్ ఓనర్స్ తో యాసంగి రబీ ధాన్యం కొనుగోలు పై నిర్వహించిన సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బీఎల్ఆర్ ముఖ్య రైతుగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.గతంలో జరిగిన పొరపాట్లను మళ్ళీ జరగకుండా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, రైస్ మిల్స్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బైండోవర్ ఉల్లంఘన ఇద్దరికి లక్ష రూపాయల జరిమానా విధింపు



**కేసముద్రం,ఫిబ్రవరి28, (తరంగాలు)** కేసముద్రం మండలంలోని గిర్ని తండాకు చెందిన బానోత్ పద్మ అనే మహిళకు అలాగే అమీనాపురం కు చెందిన ఆంగోత్ జ్యోతి, అనే మహిళకు తహసిల్దార్ దామోదర్, చెరో యాభై వేల రూపాయలు జరిమానా విధించడంతో, బానోత్ పద్మ, ఆంగోత్ జ్యోతి లు చెరో యాభై వేల రూపాయలు (మొత్తంగా లక్ష రూపాయలు)చెల్లించడం జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

కేసముద్రం మండలం గిర్ని తండకు చెందిన బానోత్ పద్మ అనే మహిళను గతంలో నాటు సారా కేసులలో ముద్దాయిగా ఉండడంతో ఆమెను కేసముద్రం తహసిల్దార్ దామోదర్, ముందు తేదీ 23-05-2024 న బైండోవర్ చేయటం జరిగింది. అయితే సదరు బానోత్ పద్మ మళ్లీ 30-08-2024 న నాటు సారాయి అమ్ముతూ పట్టు పడడం జరిగింది. అలాగే కేసముద్రం మండలం అమీనాపురం కు చెందిన ఆంగోత్ జ్యోతి అనే మహిళ కూడా గతంలో నాటు సారా కేసులలో ముద్దాయిగా ఉండటంతో, ఆమెను కేసముద్రం తహసిల్దార్ దామోదర్, ముందు తేది 29-04-2024 న బైండోవర్ చేయడం జరిగింది అయితే సదరు ఆంగోతి జ్యోతి మళ్లీ తేదీ 22-07-2024 న నాటు సారాయి అమ్ముతూ పట్టు పడటం జరిగింది.అయితే బైండోవర్ నియమాలను ఉల్లంఘిస్తూ మళ్లీ నాటు సారా అమ్ముతూ పట్టుబడడంతో, బైండోవర్ నియమాలను పాటించడం లేదని, ఉల్లంఘన నియమాల కింద సదరు బానోత్ పద్మ మరియు ఆంగోత్ జ్యోతి లను కేసముద్రం తహసిల్దార్ దామోదర్, ముందు ప్రవేశపెట్టగా వారు, సదరు మహిళలకు చేరో యాభై వేల రూపాయల జరిమానా విధించడం తో బానోత్ పద్మ మరియు ఆంగోత్ జ్యోతిలు చేరోయాభై వేల రూపాయల జరిమానా ను ప్రభుత్వ మునకు చాలన్ ద్వారా చెల్లించటం జరిగిందని గూడూరు ఎక్సైజ్ సీఐ . బిక్షపతి తెలిపారు.నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొ అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై శీలం రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్ సుధాకర్, యుగంధర్, నరేష్, వెంకన్న, బాలకృష్ణ, దేవేందర్, కిషోర్, సాయిరాం, గద్దర్, పాల్గొన్నారు.

# మానుకోట ఆస్పత్రిలో కాన్పు సర్టిఫికేట్ల కష్టాలు

**-జనన ధృవీకరణలకు అష్ట కష్టాలు**
**-ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న సిబ్బంది**
**-ప్రభుత్వ ఆస్పత్రిలో కొరవడిన పర్యవేక్షణ**
**-తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న ఆస్పత్రి సిబ్బంది**
**-జనన ధృవీకరణ నమోదులో తప్పుల తడక**
**-సరైన వివరాలు నమోదు చేయకపోవడంతో ఇక్కట్లు**
**-వివరాలు ఎంట్రీలో కొట్టొస్తున్న సిబ్బంది నిర్లక్ష్యం**
**-ఇంటి పేరు, తల్లి తండ్రిల పేర్లలో స్పెల్లింగ్ మిస్టేక్స్**
**-మిస్టేక్స్ సరి చేసుకునేందుకు లాయర్ అఫిడవిట్‌లు**
**-అడ్వకేట్ అఫిడవిట్‌లు, ఆన్‌లైన్ నమోదులో వందల్లో ఖర్చులు**
**-ఆస్పత్రి చుట్టూ పడిగాపులు కాస్తున్న బాధితులు**
**-పర్యవేక్షణ లోపం, అధికారుల అసమర్థతనమే ప్రధానకారణం**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 28 (తరంగాలు)** బర్త్ సర్టిఫికేట్ దీనికి ఇటీవల అనేక ఇక్కట్లు తలెత్తుతున్నాయి. వివరాలు సరిగ్గా ఉన్నవారికి ఎలాంటి రిస్క్ లేదు. కానీ వివరాలు సరిగ్గా నమోదు కానీ వారికే కొద్దిమంది అసమర్థతనం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పు చేయించుకోవడం ఒక ఎత్తు అయితే.. కాన్పు ధృవపత్రం తీసుకోవడం మరో ఎత్తుగా మారింది. నెలల తరబడి ఆస్పత్రి చుట్టూ తిప్పించుకుంటూ బాధితుల ఉసురుపోసుకుంటున్నారు అధికారులు. ఒక బర్త్ సర్టిఫికేట్ తీసుకోవాలంటే బాధితులు అరిగోసలు పడుతున్న ఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది.మానుకోట ఏరియా ఆస్పత్రిలో జనన ధృవీకరణ నమోదులో సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. కాన్పు కోసం వచ్చిన కుటుంబాలకు డెలివరీ వరకు బాగానే చేసిన వారి వివరాల నమోదులో మాత్రం జాప్యం చేస్తున్నారు. నిర్లక్ష్య ధోరణితో తూతూ మంత్రంగా వివరాలు ఎంట్రీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో కాన్పు అనంతరం ఆస్పత్రిలో డెలవరీకి సంబంధించిన వివరాలు తీసుకోవడానికి వచ్చే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తల్లిదండ్రుల పేర్ల నమోదులో స్పెల్లింగ్ మిస్టేక్స్ ఉంటుండగా.. ఆ ధృవపత్రం ఇవ్వడంలో కూడా అలసత్వం వహిస్తున్నారు. ఈ కారణంగా.. ఆస్పత్రికి వచ్చిన బాధితులు గంటల తరబడి వేచి ఉండటం, రోజుల తరబడి ఆస్పత్రి చుట్టూ తిరుగుతున్నారు. ఇంతటితో సమస్య సద్దుమణిగిందా అంటే.. లేదు.ఆస్పత్రిలో సిబ్బంది నమోదు చేసిన తప్పుడు వివరాలతోనే సర్టిఫికేట్ ఇవ్వడం కారణంగా.. దాన్ని సరి చేసుకునేందుకు లాయర్ అఫిడవిట్ తీసుకోవాల్సి వస్తుంది. ఈ అఫిడవిట్‌లకు వందల్లోనే ఖర్చవుతోంది. అడ్వకేట్ అఫిడవిట్ అనంతరం.. వెళ్లి మీసేవలో అప్లయ్ చేసుకొని స్థానిక మున్సిపాలిటీలో సబ్మిట్ చేయడం జరుగుతోంది. ఈ తతంగం మొత్తం పూర్తవ్వడానికి బాధితులు రోజుల తరబడి వేచిచూడాల్సిన దుస్థితి నెలకొంది. కేవలం ప్రభుత్వ ఆస్పత్రిలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తప్పుడు రికార్డులు నమోదు చేయడమే ప్రధాన కారణం. అలసత్వం వహిస్తూ బాధితులకు వెంటనే కాన్పు సర్టిఫికేట్లు ఇవ్వకపోవడంతో పడిగాపులు కాస్తున్నారు. దీన్ని జిల్లా వైద్యాధికారి కానీ జిల్లా ఉన్నతాధికారులు కానీ పట్టించుకోకపోవడం, పర్యవేక్షణ లోపించడం కారణంగా.. బాధ్యతలను మరిచి ఆస్పత్రి నిర్వహకులు, సిబ్బంది వ్యవహరిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.ఆస్పత్రిలో చేరింది మొదలు.. సరైన వివరాలు నమోదు చేసుకొని పేషెంట్ డిశ్చార్జ్ అయ్యేరోజే కాన్పు సర్టిఫికేట్ ఇస్తే.. పిల్లల జనన ధృవపత్రాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవు. ఈ పద్ధతిని ఆస్పత్రి సిబ్బంది పెడచెవిన పెట్టిన కారణంగా కొత్త ఇక్కట్లు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా.. ఆస్పత్రిలో చేరిన రోజు నుంచి డిశ్చార్జ్ అయ్యే వరకే.. బాధితులకు జనన ధృవపత్రాలు అందజేయాలని బాధితులు కోరుతున్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

## మోత్కూర్ మండల టియూడబ్ల్యూజె (ఐజెయూ) నూతన కమిటీ ఎన్నిక



**మోత్కూరు,ఫిబ్రవరి 28, (తరంగాలు)**
మోత్కూర్ మండల కేంద్రంలో టి యూ డబ్ల్యూ జె (ఐజెయూ) నూతన కమిటీని శుక్రవారం స్థానిక గ్రంథాలయంలో యూనియన్ జిల్లా మాజీ కార్యదర్శి ,జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు వెల్మినేటి జహంగీర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా ధబ్బేటి సోంబాబు, అధ్యక్షులుగా ఆకవరం శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి గా మాశెట్టి వెంకన్న,ఉపాధ్యక్షులుగా గంట శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శి గా బుంగపట్ల యాకయ్య,కోశాధికారి గా గుండు ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని యూనియన్ నాయకులు శాలువలతో ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షుడు ఆకవరం శ్రీనివాసులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తానని,జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ సభ్యులు ,గౌరవ సలహాదారులు కాయితాల నర్సిరెడ్డి, ఎస్ ఎన్ చారి,మండల కమిటీ ప్రతినిధులు ఎం డి షాకీర్,చేపూరి అనిల్,యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కాపర్తి సైమన్,ధబ్బేటి రమేష్,గాదేనబోయిన నాగరాజు,వారాల నరేష్,పోచం కన్నయ్య,నర్రె సురేష్,ముషం శ్రీను,బుంగపట్ల యాకయ్య,గోవర్ధన్ రెడ్డి,సూరారం నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి లో గల్లంతు అయి ఇద్దరు యువకులు మృతి...







**భద్రాచలం: ఫిబ్రవరి 28, (తరంగాలు)**
హైదరాబాద్, వికారాబాద్ కు చెందిన ఇద్దరు యువకులు వారి కుటుంబంతో శుక్రవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి రావడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పుణ్య స్నానాలు ఆచరించే క్రమంలో గోదావరిఖరకట్ట వద్ద సాయంత్రం 4.20 గంటలకు ప్రమాదవశాత్తు గోదావరిలో గల్లంతవ్వగా... గజఈ తగాళ్లు గాలించి ఒడ్డుకు చేర్చగా అప్పటికే యువకులు మృత్యువాత పట్టారు.స్థానిక పోలీస్ లు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థికసాయం



**శేరిలింగంపల్లి ఫిబ్రవరి 28, (తరంగాలు)**
ఆల్విన్ కాలనీ 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ బ్లాక్ నెంబర్ 30 లో నివసించే సత్యనారాయణ(89) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. భాస్కర్, సంగమేష్, రవీందర్ కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుగొండలో సైన్స్ వేడుకలు

**కేసముద్రం, ఫిబ్రవరి 28, (తరంగాలు)**
జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుగొండలో సైన్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, క్విజ్, ఉపన్యాస పోటీలను, సైన్స్ మేళాను నిర్వహించారు.భారతదేశ ప్రముఖ శాస్త్రవేత్త , అవార్డు గ్రహీత సివి రామన్ తన పరిశోధనా పత్రాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన ఫిబ్రవరి 28 రోజున జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాలేరు యాదగిరి, మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.

**వర్క్ షాప్**
జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలోని, విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్ ,ప్రాజెక్ట్స్, సెమినార్స్ పై హ్యాండ్స్ ఆన్ సైన్స్ వర్క్ షాప్ ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో జాతీయ



ఇన్నోవేటివ్ టీచింగ్ అవార్డు గ్రహీత, ఇటీవల పాండిచ్చేరిలో జరిగిన జాతీయ సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న పాఠశాల భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు డాక్టర్ వి.గురునాథరావు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరిస్తూ విద్యార్థిని విద్యార్థులకు పలు అంశాలపై తర్ఫీదును అందించారు. విద్యార్థులచే పలు రకాల సైన్స్ వస్తువులు చేయించి ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన తను రూపొందించి జాతీయస్థాయిలో ప్రదర్శించిన బ్లూటూత్ ఆధారిత ఫ్లోర్ క్లీనర్ ను ఉపయోగించి విద్యార్థిని విద్యార్థులకు న్యూటన్ నియమాలు, శక్తి నిత్యత్వ నియమాలను, ఘర్షణ తదితరంశాలపై విద్యార్థిని విద్యార్థులకు బోధించారు. అదేవిధంగా విద్యార్థులకు భవిష్యత్తులో ఇంజనీరింగ్ విద్యలో లభించే వివిధ రకాలైన కోర్సులను వారికి అర్థమయ్యేలా తెలియజేశారు.
చివరగా కార్యక్రమంలో నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య, గురునాథరావు హుస్సేన్, సత్యం, వెంకటగిరి ,భీముడు, శ్రీనివాసరావు, మల్లేశం, విజయ్ చందర్, కిషన్, వీరేందర్, రవికుమార్, భాస్కర్ , సి ఆర్ పి స్వాతి పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆలోచన స్పూర్తి తో ముందుకెళ్లాలి - తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య

**పర్వతగిరి,(ఫిబ్రవరి28)తరంగాలు:**
మండల కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల విస్తృత స్థాయి సమావేశం జిల్లా కో.కన్వీనర్ జంగిలి భాస్కర్ అధ్యక్షతన, ముఖ్యఅతిథిగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలను ఆర్థికంగా రాజకీయంగా విద్య పరంగా చైతన్యం చేస్తూనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అంబేద్కర్ ఆలోచన స్ఫూర్తితో ఆత్మగౌరవ ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటాల వైపు నిలబడి ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కంజర్ల మహేష్, జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, ఆర్



ఎస్ పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల కార్యవర్గమును ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, మండల అధ్యక్షులుగా సిరిపురం కుమారస్వామి( బూరుగుమల్ల) ప్రధాన కార్యదర్శులుగా అరిగెల రామకృష్ణ( ఏనుగల్లు). తాళ్ల రమేష్( చింత నెక్కొండ) చిన్న పాక శ్రీకాంత్( కల్లెడ), కార్యదర్శిగా నాగుల కుమార్( పర్వతగిరి), ఉపాధ్యక్షులుగా వల్లందాసు రాజు( వడ్లకొండ), రాపాక ప్రభాకర్( సోమవారం)గడ్డం ఉదయ్( దౌలత్ నగర్),కార్యవర్గ సభ్యులుగా బొక్కల ప్రభాకర్( కొంకపాక) మాసాని సునీల్.,మాసాని ప్రవీణ్( ఏనుగల్లు) జేరుపోతుల కుమారస్వామి( అనంతారం) బాధ నర్సింగరావు( గోపనపల్

## రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థానంలో నిలబెట్టాలని మా ప్రయత్నం





**-విజ్ఞాన్ వైభవ్- 2025 ప్రదర్శనను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 28, (తరంగాలు)**
గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి స్టేడియంలోజాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం (సైన్స్ డే) సందర్భంగా నిర్వహించిన విజ్ఞాన్ వైభవ్ -2025 ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు.సభా ప్రాంగణంలో శాస్త్ర రంగంలో దిగ్గజులైన దివంగత భారతరత్నాలు సీవీ రామన్, అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థానంలో నిలబెట్టడంలో తెలంగాణ ప్రభుత్వం తన వంతు ప్రయత్నం చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఆ మేరకు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ సహకారం కావాలన్నారు. దేశ రక్షణ రంగానికి ముఖ్య కేంద్రాలుగా ఉన్న హైదరాబాద్-బెంగళూరు నగరాల మధ్య డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ని కోరారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన విజ్ఞాన్ వైభవ్- 2025 ప్రదర్శనను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. సభా ప్రాంగణంలో శాస్త్ర రంగంలో దిగ్గజులైన దివంగత భారతరత్నాలు సీవీ రామన్, అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి కీలక అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రం.. ప్రత్యేకించి హైదరాబాద్ నగరం కొన్ని దశాబ్దాలుగా దేశ రక్షణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న బీడీఎల్, డీఆర్‌డీఓ, మిథాని, హెచ్‌ఏఎల్ వంటి సంస్థలు దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తదితర ఉత్పత్తులను తయారు చేస్తున్నాయి. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్‌తో పాటు బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయి. ఈ రెండు నగరాల మధ్య "హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్"ను ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని గతంలోనూ కోరాం.హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్" ఏర్పాటు ద్వారా రక్షణ రంగంలో భారీగా పెట్టుబడులు వస్తాయి. స్కైరూట్ లాంటి స్టార్టప్, ప్రైవేటు సంస్థలు ఇప్పటికే రాకెట్లను తయారు చేస్తున్నాయి. కారిడార్ ప్రకటన రక్షణ రంగానికి మరింత ఊతం ఇచ్చినట్టు అవుతుంది. హైదరాబాద్- బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు రక్షణ మంత్రిగా రాజ్‌నాథ్ సింగ్ సహకారం, మద్దతు ఎంతో అవసరం. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు తెలంగాణ ప్రభుత్వంగా మేము ప్రయత్నిస్తాం దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపైనే ఉంది. ఐటీ నిపుణులతో పాటు సంప్రదాయ కోర్సులు చదివే ఇంజనీర్ల అవసరం కూడా మన దేశానికి చాలా ఉంది. యువతను ఆ దిశగా ప్రోత్సహించేందుకు సంప్రదాయ ఇంజనీరింగ్ కోర్సులకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నాం. లక్షలాది మంది విద్యార్థిని విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించి, దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తి నింపడంలో ఇలాంటి ఎగ్జిబిషన్స్ ఉపయోగపడతాయి" అని ముఖ్యమంత్రి తెలిపారు.